


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 26-05-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 222 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఆదర్శపాలన అందిస్తా

- అన్యాయం, అధర్మం చేస్తే దేవుడు శిక్షిస్తాడు
- ప్రత్యేక హోదా సాధనకు కృషి చేయాలని దిశానిర్దేశం
- ప్రజల విశ్వాసం చూరగొని అధికారంలోకి వచ్చా
- సుపరిపాలన, అభివృద్ధిపై దృష్టి పెడతా
- శాసనసభా పక్ష నేతగా జగన్ ఏకగ్రీవం
- వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి



అమరావతి : వైకాపా అధినేత జగన్ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. తాడేపల్లిలోని వైకాపా క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యేలు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జగన్ పార్టీ నేతలనుద్దేశించి మాట్లాడారు. ప్రజల విశ్వాసం చూరగొని అధికారంలోకి వచ్చామని తెలిపారు. ఏపీలో 50 శాతం ఓటింగ్ సాధించడం గొప్ప విషయమని పేర్కొన్నారు.

అన్యాయం, అధర్మం చేస్తే దేవుడు తప్పక శిక్షిస్తాడు. వైకాపా నుంచి అక్రమంగా 23 మంది ఎమ్మెల్యేలను లాక్కున్నారు. అయితే ఇప్పుడు తెదేపాలో 23 మంది మాత్రమే ఎమ్మెల్యేలుగా గెలిచారు. మే 23నే చంద్రబాబుకు దేవుడు తగిన బుద్ధి చెప్పాడు. 23 సంఖ్యతో దేవుడు గొప్పగా స్క్రిప్ట్ రాశాడు. 2024లో మరింత మెజారిటీతో పార్టీ విజయం సాధించాలి. సుపరిపాలన, అభివృద్ధిపై తరువాయి 2లో..



## నేనున్నాను..

- ప్రజాసంక్షేమంపై దృష్టిపెట్టండి
- కేకే రాజుకు జగన్ భరోసా

విశాఖ సిటీః విశాఖ ఉత్తర నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన కెకె రాజు తాడేపల్లిలో గల పార్టీ కార్యాలయంలో అధినేత వై.యెస్ .జగన్మోహన్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి కాబోతున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ తరువాయి 2లో..

## జగన్ ప్రమాణస్వీకారానికి వేదిక ఖరారు

- ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం
- సుమారు 55వేల మంది హాజరు
- గవర్నర్ నరసింహన్ సహా సీఎం కేసీఆర్, ఇతర వీవీఐపీలు హాజరు



విజయవాడ: ఈ నెల 30న ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారోత్సవానికి అధికారులు వేదికను ఖరారు చేశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా ఈ స్టేడియంలో 35వేల మంది గ్యాలరీల్లో తరువాయి 2లో..



## సర్కారులోకి అమిత్ షా

దిల్లీ: తాజా ఎన్నికల్లో అఖండ విజయంతో ఉత్సాహంగా ఉన్న భాజపా రెండోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ప్రధానమంత్రి, మంత్రివర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈనెల 30న ఉండవచ్చని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీని తమ నేతగా ఎన్నుకొనేందుకు భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ఎంపీలంతా శనివారం సమావేశం తరువాయి 2లో..

## భారత్ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలి

- దేశ సేవ కోసం శక్తి సామర్థ్యాలు వినియోగిస్తా
- ఎన్డీయే పార్లమెంటరీ పక్ష నేతగా మోదీ
- ఎన్డీఏ పక్ష సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక



దిల్లీ: ఎన్డీఏ పక్షనేతగా జాతీయ ప్రజాస్వామ్య కూటమిలోని ఎంపీలంతా కలిసి మోదీని ఎన్నుకున్నారు. తొలుత మోదీ పేరును అమిత్‌షా ప్రతిపాదించగా.. ఆ ప్రతిపాదనను కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, రాంవిలాస్ పాసవాన్ బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే తదితరులు బలపరిచారు. అనంతరం ఎన్డీఏ పక్ష ఎంపీలంతా బల్లలు చరిచి తమ ఆమోదం తెలిపారు. దిల్లీలోని పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో శనివారం తరువాయి 2లో..

## జగన్‌పై కావాలని దాడి చేయలేదు

రాజమహేంద్రవరం : వైకాపా అధినేత జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో కోడికత్తితో దాడి చేసిన నిందితుడు శ్రీనివాస్ బెయిల్‌పై విడుదలయ్యాడు. ఏడు నెలల రిమాండ్ తర్వాత రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి బయటకు వచ్చాడు. అనంతరం మీడియాతో మాట్లాడాడు. ప్రజా సమస్యలను కొన్నింటిని పేపర్‌పై రాసుకొని వాటిని వివరించేందుకు జగన్ వద్దకు వెళ్లానని శ్రీనివాస్ తెలిపాడు. ఆ కంగారులో జగన్‌కు కత్తి తరువాయి 2లో..







## నాకు సీఎం పదవి ముఖ్యంకాదు

- ప్రజాశ్రేయస్సే ప్రధానం
- సీఎం మమత సంచలన వ్యాఖ్యలు



కోల్‌కతా: లోక్‌సభ ఎన్నికలు ముగిసిన అనంతరం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తొలిసారి మీడియా తరువాయి 2లో..



# సినిమా కళాకారుల సమస్యల పరిష్కారానికై కృషి

విశాఖసిటీ: మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తరపున సినిమా కళాకారుల సమస్యలపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని సంస్థ అధ్యక్షులు ఎం. కృష్ణ కిషోర్, కార్యదర్శి అప్పారావు, గౌరవ కార్యదర్శి రామకృష్ణ వ్యవస్థాపక సభ్యుడు ప్రసాద్, రవితేజ, హేమ వెంకటేశ్వరి లు పేర్కొన్నారు. శనివారం వైశాఖి జల ఉద్యానవనంలో నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జల ఉద్యానవనం నిర్వహణాధికారి చింతలపూడి చిట్టిబాబు మాట్లాడుతూ సినిమా రంగంకు ప్రజలను ఏ విషయంపైనైనా ఆలోచింపజేసే శక్తి ఉందన్నారు. కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సినిమా కళాకారుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సినిమా కళాకారులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'స్ఫూర్తి' స్వచ్ఛంద సంస్థ వారి ఉచిత వైద్య శిబిరం

విశాఖపట్నం : 'స్ఫూర్తి' స్వచ్ఛంద సేవా సంస్థ వారు ప్రతినెల ఆఖరు ఆదివారం అందిస్తున్న ఉచిత వైద్య సేవలులో భాగంగా ఈనెల 26 (నేడు) ఆదివారం ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత హోమియో వైద్య శిబిరం పెందుర్తి దగ్గర 'సరిపల్లి' గ్రామంలో గల 'శ్రీ సాయిబాలాజీనగర్' లే అవుట్‌లో గల 'స్ఫూర్తి సేవాసదన్' భవనంలో నిర్వహించెదరు. ప్రముఖ వైద్యులు డా.బి.వి.భాస్కర్ వచ్చి పరీక్షలు నిర్వహించెదరు. వీరు కెజిహెచ్ దగ్గరున్న చందన హోమియో క్లినిక్‌నుండి వచ్చెదరు.

స్ఫూర్తి సంస్థ వారు ఉచితంగా మందులిచ్చెదరు.

కావున ఈ అవకాశమును అందరూ ఉపయోగించుకోవలసినదిగా కార్య నిర్వాహక ధర్మకర్త నీలి జగదీశ్ కోరారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఆహారం సప్లై, నాణ్యతపై సంతృప్తి



## ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి

విశాఖపట్నం : అర్బన్-11 ప్రాజెక్టు మద్దిలపాలెం సెక్టార్‌లో గల కెఆర్‌ఎం. కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్రంలో సోషల్ ఆడిట్ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి లబ్ధిదారులను ఆహారం సప్లై, నాణ్యతపై అడిగి తెలుసుకుని కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సంతృప్తిగా వుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఆర్.సుబ్బ లక్ష్మి, ఆర్‌పిలు పి.ఈశ్వరమ్మ, టి.వర లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# 'నవరత్నాలు' అమలుకు ప్రకటన చేయాలి

విశాఖపట్నం : 2011, మార్చి 12న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి అంచెలంచెలుగా ఎదిగి నేడు అధికారంలోనికి రావడం వెనుక ప్రజలు మార్పును కోరుతున్నారనేది నిజమైంది. 2013 నవంబర్ 6న ఇడుపులపాయలో ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి 341 రోజులు 3648 కి.మీ పాదయాత్రలో అనేక గ్రామాలు, మున్సిపాల్టీలు, పట్టణాలు, నగరాలు సందర్శించి 2019 జనవరి 9న ఇచ్ఛాపురంలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర ముగించారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చారు. నవరత్నాలు పేరున ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 2014లో రాష్ట్రానికి వున్న అప్పు రూ.85వేల కోట్లు నేడు అది 3 లక్షల కోట్లుకు పెరిగింది. ప్రత్యేక హోదా సాధించడం ద్వారా కేంద్రం నుండి నిధులు రాబట్టాలి.

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం రోజున 'నవరత్నాలు' అమలు చేస్తామని ప్రకటించవలసినదిగా రాష్ట్ర అధ్యక్షుడు తుంపాల శ్రీరామమూర్తి కోరుతున్నారు.

# గొలుగొండ ఎస్సైగా నారాయణరావు బాధ్యతల స్వీకరణ



గొలుగొండ : గొలుగొండ ఎస్సైగా ఎం. నారాయణరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ఉమామహేశ్వరరావు విశాఖ బదిలీ కాగా జికెవీధి ఎస్సైగా పని చేసిన నారాయణరావు గొలుగొండ ఎస్సైగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. దీనికి అందరి సహకారం కావాలన్నారు. గ్రామాల్లో పేకాట, జూదం వంటి ఆడితే చర్యలు తప్పవన్నారు. అలాగే గ్రామాల్లో ఎక్కడైనా నాటుసారా విక్రయాలు, బెల్టు షాపుల నిర్వహణ జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసు కుంటామని అన్నారు. వాహన దారులు ఖచ్చితంగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. రికార్డులు లేకుంటే వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడినట్లు అయితే వారికి జైలు శిక్ష తప్పదన్నారు.

ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.

## 27 నుంచి ఇంటర్ ప్రయోగ పరీక్షలు

శ్రీకాకుళం : ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలను ఈ నెల 27 నుంచి నిర్వహించనున్నట్లు ఆర్‌ఐఓ డి.శ్యామలరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్న 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలకు ఒకే చోట ప్రయోగ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వైథిలింగంకు ధ్రువీకరణపత్రం అందజేత

యానాం : పుదుచ్చేరి పార్లమెంటరీ స్థానానికి నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్-డిఎంకే కూటమి అభ్యర్ధిగా పోటీ చేసిన వి.వైథిలింగం 1,97,025 ఓట్ల ఆధిక్యంతో తన సమీప ప్రత్యర్ధి డాక్టర్ కె.నారాయణసామిపై విజయం సాధించారు. ఈ ఎన్నికలలో మాజీ సీఎం వి.వైథిలింగంకు 4,44,981 ఓట్లు పోలవగా ఆలిండియా నమదురాజ్యం కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటీ చేసిన నారాయణసామికి 2,47,956 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో నోటాకు 12,199 ఓట్లు పోలవడం విశేషం. అర్ధరాత్రి వరకు లెక్కింపు కొనసాగగా కౌంటింగ్ పూర్తయ్యాక రిటర్నింగ్ అధికారి తరుణ్ ఎంపీ ధ్రువీకరణ పత్రాన్ని వైథిలింగంకు తన ఛాంబర్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వి.నారాయణ సామి, పీసీసీ అధ్యక్షుడు, ప్రజాపనులశాఖ మంత్రి ఏ నమశ్శివాయం, మంత్రులు షాజహాన్, కందసామి, డిఎంకె, కమ్యూనిస్టు, పీఎంకే పార్టీ నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. పుదుచ్చేరి పార్లమెంటు స్థానానికి నిర్వహించిన ఎన్నికలలో యానాం సెగ్మెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్ధి వి.వైథిలింగంకు 21,578 ఓట్లు రావడంతో కాంగ్రెస్‌కు పార్టీకి గత అసెంబ్లీ ఎన్నికలలో కన్నా ఓటింగ్ శాతం మెరుగైంది. 2016 ఎన్నికలలో మల్లాడి కృష్ణారావు (కాంగ్రెస్)కు 20,788 (61.34శాతం) ఓట్లు వచ్చాయి.

# ఈనెల 27 నుంచి హనుమజ్జయంతి ఉత్సవాలు



విశాఖపట్నం : ఈ నెల 27వ తేది నుండి 29తేది వరకు ఎన్.హెచ్5 దరి సూర్యనగర్ 5వ పట్టణ పోలీసు స్టేషన్ ప్రక్కన గల శ్రీశ్రీశ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు మరియు ఆలయ కమిటి సారధ్యంలో హనుమజ్జయంతి ఉత్సవాలను శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. 27వ తేది సోమవారం ఉదయం 6.30 గంటలకు మనోజ్ఞమారుతి గా శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి దర్శనం, ఉదయం 9 గంటలకు విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, ఋుత్విక్ వరుణ, అంకురార్పణ, హోమములు సాయంత్రం 5.30 గంటలకు 108 కలశారాధన విశేష పూజలు జరుగుతాయి. 28వ తేది ఉదయం 9 గంటలకు హోమములు, శ్రీ యోగసిద్ధాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం అనంతరం 108 కలశములతో అభిషేకం, అర్చన, తీర్థగోష్టి, ప్రసాద వితరణ, సాయంత్రం 5గంటలకు అర్చన, 5.30 గంటలకు తీర్థగోష్టి, సాయంత్రం 6 గంటలకు సామూహిక సుందరకాండ పారాయణ, రాత్రి 8 గంటలకు విశేష హోమములు నిర్వహిస్తాము. 29వ తేదిన హనుమజ్జయంతి సందర్భంగా ఉదయం 5 గంటలకు మంగళధ్వని, 5.30 గంటలకు సుప్రభాతసేవ, 6.30 గంటలకు సంపూర్ణ రజిత కవచధారిగా శ్రీ యోగసిద్ధాంజనేయ స్వామి వారి దర్శనం, 7 గంటలకు అర్చన, 8.30 గంటలకు విశేష హోమములు, పూర్ణాహుతి, ఉదయం 10 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణం, అర్చన తీర్థగోష్టి, మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ, అదేరోజు సాయంత్రం 6 గంటలకు శ్రీయోగ సిద్ధాంజనేయ స్వామి వారికి సింధూరంతో సహస్ర నామార్చన, రాత్రి 8.30ని॥లకు భజనానంద హారతి, రాత్రి 9 గంటలకు వేద ఆశీర్వచనం, స్వస్తి, తీర్థ ప్రసాద వితరణ జరుగును. కావున విశాఖ వాసులందరూ హనుమజ్జయంతి ఉత్సవాల్లో పాల్గొని శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి హనుమ కృపను పొందమని కోరుచున్నాము. మరిన్ని వివరములకు నేరుగా ఆలయ అర్చకుని సంప్రదించవలెను.

# భక్తిశ్రద్ధలతో తోగాలమ్మ ఉత్సవాలు

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం మండలంలోని లొద్దపుట్టి గ్రామంలో గ్రామదేవత తోగాలమ్మ వారి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. 9యేళ్లకొకసారి జరిగే ఈ ఉత్సవాలకు సుదూరు ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. లొద్దపుట్టి గ్రామంలో శుక్రవారం బైరిపురం గ్రామం నుంచి తీసుకొచ్చిన 100 అడుగుల పొడవైన రెండు కొబ్బరిచెట్లను ఊయల స్తంభాలుగా లొద్దపుట్టి గ్రామం మధ్యలో ఏర్పాటుచేస్తారు. ఈ ఊయలపై ఆశీనులైన గ్రామదేవత తోగాలమ్మ, కాళీకామాత ఊయల ఊగే కార్యక్రమాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలు ప్రారంభమైన అనంతరం తోగాలమ్మ అమ్మవారిని ఊరేగించిన గ్రామస్థులు అమ్మవారితో పాటు కాళీకామాత విగ్రహాలను గ్రామంలో ఊరేగిస్తారు. ఈసందర్భంగా అమ్మవారిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకొన్నారు. ఈ ఉత్సవాల్లో రంగురాట్నంలు, గారడీ విద్యలు, పులివేషాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

# గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటా

## అనకాపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ధి రుత్తల శ్రీరామ్మూర్తి




మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

నర్సీపట్నం : గెలుపోటములతో సంబంధం లేకుండా సిద్ధాంతపరమైన పార్టీకి పనిచేస్తున్న కార్యకర్తగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన రుత్తల శ్రీరామ్మూర్తి అన్నారు. శనివారం నర్సీపట్నం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఆయన మాట్లాడుతూ బాధ్యత గల ప్రతిపక్షంగా రాబోవు రోజుల్లో ప్రజాశ్రేయస్సుకై శ్రమిస్తానన్నారు. ఈ ఎన్నికల్లో కొంత నష్టం ఈవీఎం మెషిన్, ఎలక్షన్ కమిషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీకి జరిగిందని తెలియజేసుకుంటూ రాబోవుకాలంలో తప్పులను సరిదిద్దుకొంటూ, ప్రజల మన్నలను పొందే దిశగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులకు, అభ్యర్థుల విజయానికి శాయశక్తుల కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ దేశానికి రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ తరపున నా సహాయ సహకారాలు ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ జిల్లా లోనూ, ఈ నియోజకవర్గం లోను ఏవిధంగా ఉండబోతుంధో జూన్ రెండవ వారంలో తెలియజేస్తామన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రంలో విజయం సాధించిన నరేంద్ర మోడీ, బిజెపికి, ఇటు రాష్ట్రంలో గెలుపొందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తు న్నానన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తారని ఆశిస్తూ, నర్సీపట్నం నియోజకవర్గంలో విజయం సాధించిన పెట్ల ఉమాశంకర గణేష్‌కు మన స్ఫూర్తిగా అభినందనలు తెలియజేసు కుంటూ ఈ నియోజకవర్గ ప్రజ లకు సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాను. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడిమి రాము, అప్పారావు, సిద్ధ, గోవిందరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# జగన్ ప్రమాణస్వీకారానికి వేదిక ఖరారు

కూర్చొనే అవకాశం ఉండడం, దిగువన మరో 20వేల మంది కూర్చొనే వెసులుబాటు ఉండటంతో అధికారులు ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. మొత్తంగా 50వేల మందికి పైగా కూర్చొనే వెసులుబాటు ఉండటంతో ఈ మేరకు అక్కడే ప్రమాణస్వీకారోత్సవం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎల్వీ సుబ్రమణ్యం నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ నిర్ణయించింది.

తొలుత చినఅవుటపల్లి జాతీయ రహదారికి ఆనుకొని వున్న ఓ ప్రాంతంలో ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చేయాలని అధికారులు భావించినప్పటికీ.. వైఎస్ జగన్ మాత్రం విజయవాడలోనే ప్రమాణస్వీకారం చేస్తానని చెప్పడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా మున్సిపల్ మైదానంలోకి వచ్చిన రహదారులు, ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ అధికారుల్ని ఆదేశించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్‌తో పాటు తెలంగాణ సీఎం కేసీఆర్, ఇతర వీవీఐపీలంతా హాజరయ్యే అవకాశం ఉండటంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### ఆహ్వానాన్ని మన్నించి కుటుంబ సమేతంగా రండి

తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్‌తో వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి భేటీ అయ్యారు. సుమారు గంటపాటు జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా ఎన్నికల్లో అపూర్వ విజయం సాధించిన జగన్‌ను గవర్నర్ అభినందించారు. ఎన్నికల్లో 151 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసిన తమ పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరారు. పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన అనంతరం తాడేపల్లి నుంచి గన్నవరం వచ్చి అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో జగన్ హైదరాబాద్ చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి నేరుగా ప్రత్యేక వాహన శ్రేణిలో రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. రాజ్‌భవన్ వద్ద ఆయనకు వైకాపా శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ భేటీలో రాష్ట్రంలోని రాజకీయ పరి స్థితులతో పాటు పరిపాలనా అంశాలపై చర్చించి నట్టు సమాచారం. ఈ నెల 30న ప్రమాణస్వీకారోత్సవానికి జగన్ ముహూర్తం ఖరారు చేసుకున్న నేపథ్యంలో గవర్నర్‌ను ఆహ్వానించారు.

అంతకుముందు వైకాపా ముఖ్య నేత బొత్స సత్యనారాయణతో పాటు పలువురు నేతలు రాజ్‌భవన్‌కు చేరుకొని జగన్‌ను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటూ చేసిన తీర్మానం ప్రతిని గవర్నర్‌కు అందజేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం జగన్ ప్రగతిభవన్‌కు వెళ్లి సీఎం కేసీఆర్‌తో సమావేశమై ఈ నెల 30న విజయవాడలో జరిగే తన ప్రమాణస్వీకారోత్సవానికి కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానించనున్నారు.

### *బేగంపేటలో అభిమానుల కోలాహలం*

అంతకముందు, జగన్ బేగంపేట విమనాశ్రయానికి చేరుకోగానే.. ఆయన రాకకోసం సుమారు రెండు గంటలుగా వేచిచూసిన వైకాపా నేతలు, కార్యకర్తలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. జగన్ ప్రత్యేక వాహన శ్రేణిలో బయటకు రాగానే నినాదాలు చేశారు. దీంతో జగన్ అభివాదం చేసి పలకరిస్తూ ముందుకు సాగారు. జగన్ వాహనం వద్దకు వెళ్లి ఆయన్ను కలిసేందుకు కార్యకర్తలు ఉత్సాహం చూపారు. దీంతో విమానాశ్రయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. జగన్ రాక సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భారత్ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలి

ఎన్డీఏ పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భాజపా, దాని మిత్రపక్షాలు పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా.. ఎన్డీఏ పక్ష నేతలు, ఎంపీలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఆధునిక భారత్ దిశగా మనం ప్రయాణం ప్రారంభించాం. ఈ ప్రయాణంలో మీరంతా ఎంతో బాగా సహకరించారు. తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన వారందరికీ అభినందనలు. ఈ ఐదేళ్లలో భారత్ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశాం. ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు ఈసారి కూడా సరికొత్త ఉత్సాహంతో ముందుకెళ్తాం. భారత ప్రజాస్వామ్యం ఉన్నతి దిశగా పయనిస్తోంది. ఎంత ఉన్నత స్థితికి ఎదిగినా సేవా భావం మాత్రం మర్చిపోం. ఈ సార్వత్రిక ఎన్నికలు భాజపాకు సానుకూలంగా ఉన్నాయి. మనపై ఈ అనుకూలధోరణి అనేది నమ్మకం అనే దారంతో ముడివేసి ఉంది. ఈ నమ్మకం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉండడమే కాదు.. సాధారణంగా జనంలోనూ ఉంటుంది.

### *ప్రపంచమంతా సబ్ కా సాథ్, సబ్ కా వికాస్..*

ఈ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు కూడా కష్టపడ్డారు. ఎండలు వడగాలులను సైతం లెక్కచేయకుండా ప్రజలు ఓటేశారు. ఇంత శాతం ఓటింగ్ గతంలో ఎప్పుడూ నమోదు కాలేదు. ఈసారి ఎన్నికల్లో మహిళలు పురుషులతో సమానంగా ఓటేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళా ఓటర్ల సంఖ్య మరింత పెరుగుతుంది. అదే విధంగా ఈసారి ఎక్కువ మంది మహిళా ఎంపీలు ఎన్నికయ్యారు. 17 రాష్ట్రాల్లో యాభై శాతానికి పైగా ప్రజలు మనల్ని నమ్మి ఓటేశారు. ఎన్డీఏకు దేశ హితమే అన్నింటికంటే ముఖ్యం. ఎన్నికల ప్రచార స్థలాలను పుణ్య స్థలాలుగా భావించా. ఎనర్జీ, సీనర్జీ ద్వారా ఏన్డీఏ ముందుకెళ్తోంది. దేశ సేవ కోసం నా పూర్తి శక్తి సామర్థ్యాలు వినియోగిస్తా. ఈ సేవకుడిపై దేశ ప్రజలు నమ్మకం ఉంచారు. ప్రజల సహకారంతో ఈ దేశాన్ని ప్రగతి బాట పట్టిస్తాం. మన సబ్‌కా సాథ్, సబ్ కా వికాస్ మంత్రాన్ని ప్రపంచమంతా అనుసరిస్తోంది. అని మోదీ ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీఏలోని పార్టీ నేతలందరికీ శుభాభినందనలు తెలిపారు. భారత్‌లో క్లిష్టమైన ఎన్నికల ప్రక్రియను ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించిందని కొనియాడారు.

# నాకు సీఎం పదవి ముఖ్యంకాదు

సమావేశం ఏర్పాటు చేశారు. తాను ముఖ్యమంత్రిగా కొనసాగాలని అనుకోవడం లేదని సీఎం మమత ప్రకటించారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని.. పార్టీ గుర్తు ముఖ్యమని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ స్పష్టం చేశారు. తాను ఆరు నెలలు పని చేయలేకపోయానని పార్టీకి చెప్పినట్లు ఆమె తెలిపారు. బెంగాల్ రాష్ట్రంలో ఉన్న 42 లోక్‌సభ స్థానాలకు గానూ తృణమూల్ కాంగ్రెస్ 22 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. బీజేపీ 18 ఎంపీ స్థానాలు, కాంగ్రెస్ 2 ఎంపీ స్థానాల్లో గెలుపొందింది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 543 ఎంపీ స్థానాలకు గానూ బీజేపీ 303 ఎంపీ స్థానాలు, మిత్ర పక్షాలతో కలిపి బీజేపీ 352 ఎంపీ స్థానాలు కైవసం చేసుకుంది.

# నేనున్నాను..

సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ రాజన్న రాజ్యం కోసం ప్రజలందరూ వైస్సార్ పార్టీ కి ఓటు వేశారని మన జగనన్న ముఖ్యమంత్రి కావాలనే నా కల నెరవేరిందని , ప్రభుత్వం తరుపున చేపట్టబోయే ప్రతి అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకొంటూ నవరత్నాలు పథకాలను ప్రజలకు చేరువయ్యేల చూస్తూ నియోజకవర్గ అభివృద్ధి కై దృష్టి పెట్టాలని అధినేత సూచించారని కె.కె.రాజు అన్నారు.

# ఆదర్శపాలన అందిస్తా

దృష్టి పెడతాం. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా పరిపాలన అందిస్తాం. అని జగన్ అన్నారు. శాసనసభా పక్ష భేటీ అనంతరం పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంటరీ పార్టీ నేత ఎంపిక నిర్ణయాన్ని నేతలు జగన్‌కు అప్పగించారు. ఈ భేటీలో జగన్ మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా సాధనకు ఎంపీలు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

# సర్కారులోకి అమిత్ షా

కానున్నారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో సాయంత్రం 5 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని భాజపా తెలిపింది. అంతకుముందు భాజపా ఎంపీలు పార్లమెంటు భవనంలోనే ప్రత్యేకంగా సమావేశమవనున్నారు. ఎంపీల సమావేశంలో మోదీ ప్రసంగించే అవకాశం ఉంది. మోదీయే తమ ప్రధాని అభ్యర్థిగా ఇప్పటికే ఎన్డీయే ప్రకటించిన నేపథ్యంలో ఈ సమావేశం లాంఛనప్రాయమే. ఈసారి మంత్రివర్గంలో పలువురు కొత్త నేతలకు అవకాశం దక్కవచ్చనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మోదీ సారథ్యంలోని నూతన మంత్రివర్గంలో భాజపా అధ్యక్షుడు అమిత్ షాకు అత్యంత కీలకమైన హోం, ఆర్థిక, విదేశాంగ, రక్షణ శాఖల్లో ఏదో ఓ మంత్రిత్వశాఖ బాధ్యతలు లభించే అవకాశం ఉందని పార్టీ నాయకులు పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఈసారి జైట్లీ దూరం!

అరుణ్‌జైట్లీ, సుష్మాస్వరాజ్‌లకు ఆరోగ్య సంబంధమైన సమస్యలున్న నేపథ్యంలో వారిద్దరికీ కొత్త మంత్రివర్గంలో చోటు లభించకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అనారోగ్య కారణాలతోనే జైట్లీ, సుష్మాలిద్దరూ ఈసారి ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండిపోయిన విషయం తెలిసిందే. మంత్రివర్గంలో చేరే విషయంలో జైట్లీ (66) ఆసక్తి చూపడం లేదని అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి.

# జగన్‌పై కావాలని దాడి చేయలేదు

తగిలిందని చెప్పుకొచ్చాడు. నేను కావాలని దాడి చేయలేదు. అది అనుకోకుండా జరిగింది. జగన్‌కు నేను అభిమానిని. తప్పు చేశానని నిరూపిస్తే శిరచ్ఛేదం చేసుకుంటా. దాడి జరిగిన అనంతరం నన్ను అక్కడ ఉన్న వారు కొడుతుంటే జగనే ఆపారు. ఈ రోజు నేను ప్రాణాలతో ఉన్నానంటే అందుకు ఆయనే కారణం. ప్రజలు కోరుకున్న విధంగా జగన్ సీఎం కావడం సంతోషంగా ఉంది. అని శ్రీనివాస్ అన్నాడు.

# వెలగపూడిని అభినందించిన రెల్లివీధి కుల పెద్దలు



విశాఖ సిటీ: ఇటీవల జరిగిన ఎన్నికలలో ఘన విజయాన్ని సొంతం చేసుకున్న విశాఖ తూర్పు నియోజక వర్గ హ్యాట్రిక్ వీరుడు వెలగపూడి రామక ృష్ణబాబును 18వ వార్డు, చిన్నవాల్తేర్‌లోని రెల్లి వీధి కుల పెద్దలు, హరిహర బాల రెల్లి యువజన సంఘం (రిజిస్టర్డ్ నెంబర్ 65/1983) అధ్యక్షుడు డాక్టర్ చెన్న గౌరీ శంకర్, సంఘ పాలకవర్గ సభ్యులు తదితరులు వెలగపూడిని అభినందించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు డాక్టర్ చెన్న గౌరీ శంకర్ మాట్లాడుతూ తూర్పు నియోజక వర్గాన్ని అత్యధిక ప్రమాణాలతో అభివ ృద్ధి చేసినందుకు ప్రజలందరు ఎమ్మెల్యే వెలగపూడికి పట్టం కట్టారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తీర్చడమే పరమావధిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి కి తూర్పు నియోజకవర్గంలో సాటిలేదని ఈ సందర్భంగా రెల్లివీధి కుల పెద్దలు తెలిపారు. తమ రెల్లి వీధి గ్రామ దేవత మరిడిమాంబ అమ్మవారి ఉత్సవాలను జూన్ 23 నుంచి జూలై 7వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హరిహర బాల రెల్లి యువజన సంఘం (రిజిస్టర్డ్ నెంబర్ 65/1983) ఉపాధ్యక్షుడు చెన్నా రమేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు చెన్న నాగరాజు, శిరం శెట్టి గురుమూర్తి, కుప్పిలి నారాయణరావు, కుల పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ బాలల సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జే డి లక్ష్మినారాయణ



భీమునిపట్నం : భీమిలి మండలం గొల్లల తాళ్ళవలస గ్రామంలో వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు అనాథ బాలల సంరక్షణ కేంద్రం ను జే డి లక్ష్మినారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భీమిలి నియోజకవర్గం . వై. ఎస్. ఆర్. సి. పి. నాయకులు , జీరు వెంకటరెడ్డి, రమణ, భారతి, శ్రీను, మొకర నర్సింగరావు, కిరణ్, మణికంఠ స్వీట్స్ అదినేత ఆదిమూలం నాగరాజు, జి. ఆర్. ఉమ, నందిక శ్రీను, రమణ, కలిగొట్లస్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ మేనిజింగ్ డైరెక్టర్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి , ముత్యాలరావు, టి.డి.పి. నాయకులు బమ్మిడి ఉమాదేవి, భీమిలి డివిజన్ టిడిపి అద్యక్షుడు గంటా నూకరాజు , కోరాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రందాలయంలో విద్యార్ధులకు వ్యాసరచన పోటీలు



భీమునిపట్నం : స్థానిక శాఖ గ్రందాలయంలో విద్యార్ధులకు వేసవి శిభిరంలో బాగంగా శనివారం ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్ధులకు జాతిపిత మహాత్మా గాంధీ గురించి మరియు ఆరు నుంచి పదవ తరగతి విధ్యార్ధులకు గ్రందాలయములు వాటి ప్రయోజనాలు అను అంశంములపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్స్ హిందీ ప్రేమి మండలి అద్యక్షులు కె ఎస్ ఆర్ క ృష్ణారావు, వి.దొరబాబు, గ్రందాలయ అదికారి బి.వి.ఎస్. అప్పారావు విద్యార్ధిని విద్యార్ధులు పాల్గొన్నారు.

# నేడు స్వేరోస్ విక్టరీ డే సెలబ్రేషన్స్



డాబాగార్డెన్స్: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో చదివిన 13 సంవత్సరాల బాలిక పూర్ణ, 15 సంవత్సరాల బాలుడు ఆనంద్ ప్రపంచంలో అత్యంత ఎత్తయిన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి ప్రపంచ రికార్డులు తిరగరాశారని, ఈ సందర్భంగా నేడు గురజాడ కళాక్షేత్రంలో స్వేరోస్ విక్టరీ సెలబ్రేషన్ నిర్వహిస్తున్నట్టు స్వేరోస్ ఇంటర్నేషనల్ సంస్థ కేంద్ర సభ్యుడు దుర్గయ్య, ఉపాధ్యక్షుడు కనకరాజు, జనరల్ సెక్రటరీ కైలాస్ లు పేర్కొన్నారు. శనివారం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎవరెస్టు శిఖరాన్ని పూర్ణ, ఆనంద్‌లు అధిరోహించి భారత జాతీయ పతాకాన్ని, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆ ప్రదేశంలో ఆవిష్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐపీఎస్ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొంటారని, సుమారు రెండు వేల మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను కూడా అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. గురుకుల పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా వారు ఆహ్వానించారు.

# ఎపిఆర్‌జెసి ప్రవేశ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్ధినికి స్టేట్ ఫస్ట్



నర్సీపట్నంః ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షలో నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన వనపర్తి హర్షిత స్టేట్ ఫస్ట్ ర్యాంకు కైవసం చేసుకొందని పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి తెలియజేశారు. హర్షిత తమ పాఠశాలలో 7వ తరగతిలో చేరి 2018-2019 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 10/10 జిపిఎతో ఉత్తీర్ణత చెంది ఇటీవల జరిగిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో కూడా 312వ ర్యాంకు సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్ధిని హర్షిత మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రత్యేకంగా రూపొందించిన టెక్నో సిలబస్, ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సాహం వల్ల ఇంతటి ఘన విజయం సాధించగలిగానని పేర్కొంది. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్ధినికి సంస్థ ఏజియం సురేష్, ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ అభినందించారు. తల్లిదండ్రులు వనపర్తి చిట్టిబాబు, లక్ష్మిలు తమ కుమార్తె విజయాన్ని అభినందిస్తూ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఖైనీ, గుట్కా స్వాదీనం

రావికమతంః కొత్తకోటలో విక్రయానికి తరలిస్తున్న గుట్కా, ఖైనీ ప్యాకెట్లను స్థానిక పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి మేడివాడకు చెందిన వ్యాపారి కొనగళ్ల నాగేష్‌పై కేసు నమోదు చేశారు. కొత్తకోట ఎస్సై దామోదర్‌నాయుడు అందించిన వివరాల మేరకు కొత్తకోట పోలీసులు బిఎన్ రోడ్డు మార్గంలో స్థానిక ఆర్‌సిఎం చర్చికి సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. మేడివాడకు చెందిన వ్యాపారి కొనగళ్ల నాగేష్ ద్విచక్ర వాహనంపై ఇరువైపులా సంచులతో వస్తుండగా వాహనాన్ని నిలిపివేసి తనిఖీ చేయగా నిషేదిత ఖైనీ, గుట్కాలు భారీగా బయటపడ్డాయి. దీంతో వాటిని స్వాదీనపర్చుకొని ఆరాతీయగా గుట్కా వ్యాపారం చేస్తున్నట్లు వ్యాపారి పోలీసుల ఎదుట అంగీకరించారు. దీంతో గుట్కా, ఖైనీ ప్యాకెట్లను స్వాదీనం చేసుకొన్నామని వ్యాపారి నాగేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దామోదర్‌నాయుడు తెలిపారు.

# పల్లెల్లో ముమ్మరంగా ఉపాధి పనులు

నాతవరంః మండల కేంద్రమైన నాతవరంతో పాటు మిగతా 26 పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం వేసవిలో వ్యవసాయ పనులు లేకపోవడం, ఇతర పనులు దొరక్క పోవడంతో కూలీలు ఉదయాన్నే ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారు. జాబ్ కార్డులు ఉన్న ప్రతీ ఒక్కరూ పనులపైనే శ్రద్ధ చూపుతున్నారు. కూలీలకు వారాల తరబడి కూలీ డబ్బులు చెల్లించకపోయినా ఏ పని దొరక్కపోవడంతో ఇటుగానే అడుగులు వేస్తున్నారు. ఇదిలా ఉంటే మండు వేసవిలో ఉపాధి పనులు చేస్తున్నందున ఎప్పటికప్పుడు చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలని అంతా కోరుతున్నారు.

# ఇటుక బట్టీల వద్ద బడి ఈడు పిల్లలు



నర్సీపట్నంః నర్సీపట్నం మండలంలో పలు ఇటుక బట్టిల వద్ద నివాసం ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తింపు చేసినట్లు నర్సీపట్నం ఎంఇఒ జి.సాయిశైలజ తెలిపారు. శనివారం పలు ఇటుక బట్టిల దగ్గర నివాసాల వద్ద పిల్లలను గుర్తించామన్నారు. వీరిలో బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను విజ్ఞప్తిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు రుత్తల రాజాచంద్ర, వెంకట్రావు, దేముడునాయుడు పాల్గొన్నారు.

## రాయితీపై గడ్డి, పశుదాణా

కొయ్యూరుః రాయితీపై గడ్డి, దాణా సరఫరా చేస్తున్నట్లు రాజేంద్రపాలెం పశువైద్యాధికారి కె.రాజేష్ తెలిపారు. వేసవి దృష్ట్యా పశుపోషణకు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించినట్టు ఆయన వివరించారు. ఇందులో భాగంగా శైలేష్ గడ్డి కిలో రూ.2 టిఎంఆర్ రూ.3.50 దాణా రూ.4 వంతున రైతులకు పంపిణీ చేస్తామన్నారు. పశుపోషకులు వీటిని వినియోగించేందుకు తమను సంప్రదించాలని కోరారు.

## బంద్ పాక్షికం

కొయ్యూరుః పాడువా ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టులు పిలుపునిచ్చిన బంద్ కొయ్యూరు మండలంలో పాక్షికంగా జరిగింది. వ్యాపార సముదాయాలు తెరుచుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు యధావిధిగా తిరిగాయి. మావోయిస్టులు పిలుపునిచ్చిన బంద్ కొయ్యూరు మండలంలో ఎక్కడా కానరాలేదు. కొయ్యూరు, మంప పోలీసులు ప్రధాన కూడళ్లల్లో వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. అనుమానితులను ప్రశ్నించి విడిచిపెట్టారు.

## యరాడల రహదారిలో..గుర్తుతెలియని మృతదేహం

### మృతదేహం...అనుమానాస్పదంగా కేసు నమోదుచేసిన మల్కాపురం పోలీసులు



సిందియా:మల్కాపురం పోలీస్టేషన్ పరిధి యరాడకు వెళ్ళే రహదారిలో ఒక ముళ్లపొదలలో.. గుర్తుతెలియని మృతదేహన్ని శనివారం..మల్కాపురం పోలీసులు కనుగొన్నారు. అనుమానాస్పదమృతిగా పోలీ సులు కేసు నమోదు చేశారు... మల్కాపురం పోలిసులు తెలిపిన వివరాలప్రకారం........ జీవీఎంసీ45వ.. వార్డ్. యరాడకు వెళ్ళే మార్గంలో... గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని..శరీరం పై చొక్క తప్ప... క్రింద భాగంలో ఎటువంటి...దుస్తులు...లేవని...అయితే.. మృతుడి శరీరంపై ఎటువంటి గాయాలు లేవని...అయితే..కేవలం ఎండల కారణంగా..వడదెబ్బ వలన చనిపోయి ఉండవచ్చు అని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. స్థానికులు సమాచారం మేరకు...సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించామని...మృతిని వివరాలు తెలియాల్సి వుందని తెలిపారు.

అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసినట్లు మల్కాపురం ఎఱ భాస్కరరావు తెలిపారు. తెలిసిన వారు ఎవరైనా ఉంటే సమాచారం తెలిపాలని పోలీసులు కోరారు.

# గెడ్డలు కాలువల పూడికతీత పనులు తక్షణం ప్రారంభించండి

- సోర్స్ సెగ్రిగేషన్ పై ప్రత్యేకంగా దృష్టి సారించండి
- హైరిస్క్ ప్రాంతాలలో ప్రత్యేక సర్వయిలెన్స్ నిర్వహించండి
- గతంతో పోల్చితే మలేరియా, డెంగూ కేసులు తగ్గు ముఖం
- ప్రజలను అప్రమత్తం, చైతన్యవంతం చేయండి
- ముందు జాగ్రత్తగా మాస్ సర్వయిలెన్స్ సత్ఫలితాలు
- జూన్ నెల నుండి జీరో బ్రిడింగ్‌కు చర్యలు
- పారిశుధ్య లోపానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు వారం రోజుల జీతం కట్
- ఆరవజోన్ శానిటరీ సూపర్‌వైజర్ సస్పెన్షన్
- నాలుగవ జోన్ ఇఇకి మాతృసంస్థకు సరెండర్
- ఖాళీస్థలాలు, వాటర్ లాగింగ్ ప్రదేశాల గుర్తింపు

\- కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: జివియంసి పరిధిలోని అన్ని గెడ్డలు, కాలువలు పూడికతీత పనులను తక్షణం ప్రారంభించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో శానిటరీ అంశాలపై శనివారం ఆయన అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్లుతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోర్స్ సెగ్రిగేషన్, హెూం కంపోస్టింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. హైరిస్క్ ప్రాంతాలలో ప్రత్యేక సర్వయిలెన్స్ నిర్వహించి దోమల ఉత్పత్తి, వ్యాప్తిని అరికట్టాలని పేర్కొన్నారు. గత సంవత్సరం ఏప్రిల్, మే నెలలతో పోల్చితే మలేరియా డెంగూ కేసులు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. జూన్ నెల నుండి ప్రత్యేక సర్వయిలెన్స్ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలను అప్రమత్తం, చైతన్యవంతం చేయడానికి కార్యాచరణ అమలు చేయాలని అభిలషించారు.



"జీరో బ్రీడింగ్" లక్ష్యంగా అందరు జోనల్ వార్డు ప్రత్యేక అధికారులు చొరవ చూపాలని కోరారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందులకు ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్స్‌కు వారం రోజుల జీతం కట్‌చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఆరవ జోన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరవజోన్ ఇ.ఇ ని మాతృసంస్థకు సరెండర్ చేయాలని ఆదేశించారు. ఖాళీస్థలాలు, వాటర్ లాగింగ్ స్థలాలను గుర్తించడం, బాగుచేయడం చేయాలని సూచించారు. న వీం క్షా సమా వేశానికి అదనపు కమిషనర్లు (జనరల్) జివివి యస్ మూర్తి, టి.సకలారెడ్డి, పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, జిల్లా మలేరియా అధికారి వై.మణి, బయాలజిస్ట్ పైడిరాజు, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు యస్.ఇలు, ఇ.ఇలు జోనల్, వార్డు ప్రత్యేక అధికారులు హాజరైనారు.

## సబ్సిడిపై మొక్క జొన్న విత్తనాలు

యలమంచిలి రూరల్ః రైతుల సౌకర్యార్ధం సబ్సిడిపై మొక్కజన్న విత్తనాలు అందజేస్తున్నట్టు ఏటికొప్పాక పశువైద్యాధికారి పి.భానుబాబు తెలిపారు. 5కిలోల విత్తనాలు రూ.290 కాగా సబ్సిడి పోను రూ.72.50 చెల్లిస్తే సరిపోతుందన్నారు. విత్తనాలు కావలసిన రైతులు తమ భూమి పాసు పుస్తకం, ఆధార్ కార్డు, జెరాక్స్ కాఫీలతో ఏటికొప్పాక పశువుల ఆసుపత్రిలో పొందవచ్చునని తెలిపారు.




# గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటా

## అనకాపల్లి కాంగ్రెస్ ఎంపి అభ్యర్ధి రుత్తల శ్రీరామ్మూర్తి



నర్సీపట్నం: గెలుపోటములతో సంబంధం లేకుండా సిద్ధాంతపరమైన పార్టీకి పనిచేస్తున్న కార్యకర్తగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్ధిగా పోటీ చేసిన రుత్తల శ్రీరామ్మూర్తి అన్నారు. శనివారం నర్సీపట్నం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఆయన మాట్లాడుతూ బాధ్యత గల ప్రతిపక్షంగా రాబోవు రోజుల్లో ప్రజాశ్రేయస్సుకై శ్రమిస్తానన్నారు.

ఈ ఎన్నికల్లో కొంత నష్టం ఈవీఎం మెషిన్, ఎలక్షన్ కమిషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీకి జరిగిందని తెలియజేసుకుంటూ రాబోవుకాలంలో తప్పులను సరిదిద్దుకొంటూ, ప్రజల మన్నలను పొందే దిశగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్ధులకు, అభ్యర్ధుల విజయానికి శాయశక్తుల కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ఈ దేశానికి రాష్టానికి కాంగ్రెస్ పార్టీ తరపున నా సహాయ సహకారాలు ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ జిల్లాలోనూ, ఈ నియోజకవర్గం లోను ఏవిధంగా ఉండబోతుందో జూన్ రెండవ వారంలో తెలియజేస్తామన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రంలో విజయం సాధించిన నరేంద్ర మోడీ, బిజెపికి, ఇటు రాష్ట్రంలో గెలుపొందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కు భాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తారని ఆశిస్తూ, నర్సీపట్నం నియోజకవర్గంలో విజయం సాధించిన పెట్ల ఉమాశంకరగణేష్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటూ ఈ నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాను.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడిమి రాము, అప్పారావు, సిద్ధ, గోవిందరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ప్రతిపక్ష బలహీనత

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పొందడమే కాకుండా రెండవసారి కూడా ప్రతిపక్ష హోదా పొందకపోవడం నాయకత్వ బలహీనతను వెల్లడిస్తున్నది. లోక్‌సభలో ప్రతిపక్ష హోదా పొందాలంటే కనీసం పది శాతం, యాభై ఐదు సీట్లు ఉండాలె. 2014 ఎన్నికలలో 44 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ ఈసారి దేశవ్యాప్తంగా 52 సీట్లు మాత్రమే గెలుచుకున్నది. ఒకప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నట్టి కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు 17 రాష్ట్రాలలో ఒక్క సీటు కూడా సాధించలేకపోవడం ఆశ్చర్యకరమే. ఈ పదిహేడు రాష్ట్రాలలో ఈశాన్య ప్రాంత చిన్న రాష్ట్రాలే కాదు, రాజస్థాన్, గుజరాత్ వంటి పెద్ద రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో సోనియా గెలిచిన రాయ్‌బరేలీని మినహాయిస్తే మరొక్కసీటు కూడా గెలుచుకోలేదు. రాహుల్‌గాంధీ అమేథీలో ఓడిపోయా రు. తాము పదిహేడు రాష్ట్రాలలో యాభై శాతానికి పైగా ఓట్లు గెలుచుకున్నామని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా వెల్లడించారు. బీజేపీకి నాలుగు రాష్ట్రాలలో మాత్రమే ప్రాతినిథ్యం లేదు. ఈ నాలుగు రాష్ట్రాలు- కేరళ, పుదుచ్చేరి, ఏపీ, తమిళనాడు దక్షిణాదివే కావడం విశేషం. ఒకప్పుడు హిందీ రాష్ట్రాలకే పరిమితమైన బీజేపీ కొత్త ప్రాంతాలకు చొచ్చుకొని వస్తుంటే, కాంగ్రెస్ పార్టీ బలహీనంగా నిలిచిపోతున్నది. మోదీ నాయకత్వంలోని బీజేపీ ఉధ ృతికి కాంగ్రెస్, ఇతరపక్షాలు నిలబడలేక పో యిన మాట వాస్తవమే. కానీ బీజేపీ బలంతో పాటు ప్రతిపక్షాల బలహీనత చర్చించుకోదగిన విష యం. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ నాయకత్వం లోపం ఈ ఎన్నికలలో కూడా స్పష్టం గా కనిపించింది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడికి కూడా ప్రధాన పాత్ర ఉంటుంది. ప్రతిపక్ష నేతను కాబో యే ప్రధానిగా పేర్కొంటారు. కొన్ని కీలక పదవులను భర్తీచేసే కమిటీలో ప్రతిపక్ష నేతను కూడా చేర్చవలసి ఉంటుంది. గత లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకపోవడంతో పెద్ద సంఖ్య గల ప్రతిపక్ష పార్టీని సంప్రదించే విధంగా నిబంధనలను మార్చవలసి వచ్చింది. సీవీసీ, సీబీఐ డైరెక్టర్ పదవులను ఈ విధంగా భర్తీ చేయవలసి వచ్చింది. ప్రతిపక్షానికి ఉన్న ప్రాధాన్యం ఎంతటిదో దీనివల్ల తెలుస్తున్నది. కాంగ్రెస్ పార్టీ పదేం డ్లు అధికారంలో ఉన్నప్పటికీ, కనీసం మంత్రి పదవి స్వీకరించని రాహుల్‌గాంధీ గత లోక్‌సభ లో కాంగ్రెస్ శాసన సభాపక్ష నేత స్థానాన్ని కూడా స్వీకరించకుండా ఖర్గేకు అప్పగించారు. గెలుపోటములతో నిమిత్తం లేకుండా వీలైనంత వరకు క్రియాశీలంగా, బాధ్యతలు మోసే విధం గా ఉండటం రాజకీయ నాయకుడి లక్షణం. కానీ రాహుల్‌గాంధీలో అటువంటి సహజాతాలు కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి స్వీకరించడానికి ముందునుంచే రాహుల్‌గాంధీ పార్టీకి కాబోయే నాయకుడిగా చలామణి అయ్యారు. కాంగ్రెస్ పార్టీ పదేండ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు సోనియా గాంధీ తెరవెనుక చక్రం తిప్పారు. ఈ దశలో కూడా రాహుల్ అధికార రాజకీయాలకు దగ్గరగానే ఉన్నారు. అయి నా రాహల్‌గాంధీకి రాజనీతి ఒంటబట్టినట్టు లేదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి స్వీకరించిన తర్వాత కూడా ఆయనలో మార్పు లేదు. ఈ ఎన్నికలలో సోనియా ప్రత్యక్ష పాత్ర ఏమీ లేదు. అంతా రాహుల్ నిర్ణయాల మేరకే జరిగింది. కానీ ఆయన ఎన్నికల సందర్భంగా వాస్తవిక ద ృష్టితో వ్యవహరించలేదు. అందువల్ల పార్టీ వైఫల్యాలకు ఆయన బాధ్యత వహించక తప్పదు. ఇటీవలి కాలంలో ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీ అనుసరించి వ్యూహం గమనిస్తే, ఆయ న బీజేపీతో నిజంగా పోరాడదలుచుకున్నారా అనే అనుమానం కలుగడం సహజం. ప్రచారంలో ప్రధాని మోదీపై విరుచుకుపడినప్పటికీ, కార్యాచరణలో మిత్రపక్షాలతో తలపడ్డారు. ఎన్నికల తం త్రం కూడా యుద్ధాన్ని పోలి ఉంటుంది. బీజేపీ మొదటి దశలో ప్రాంతీయ పక్షాలతో, తుది దశలో కాంగ్రెస్‌తో తలపడ్డది. మొదటి దశలో బీజేపీని నైతికంగా దెబ్బతీయడానికి ప్రాంతీయ పార్టీలను ప్రోత్సహిస్తే, తనవరకు వచ్చేవరకు మరింత బలహీనపడేది. కానీ తాను ప్రాంతీయ పార్టీలతో వైష మ్యం పెంచుకొని బీజేపీ బలాన్ని పెంచారు. దీనివల్ల మోదీ వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టడంలో విఫలమయ్యారు. రైతులకు సంబంధించిన న్యాయ్ పథకాన్ని కూడా ప్రజలకు చేర్చలేకపోయారు. ఎన్నికలంటే ఏదో ఎదుటి పక్షాన్ని విమర్శించడం కాదు.

# మోదీ ఉండటం భారతీయుల అదృష్టం : ట్రంప్

### ఫోన్లో అభినందించిన ట్రంప్



దిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నరేంద్రమోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభినందనలు తెలియజేశారు. ఎన్ని కల ఫలితాలు తెలియగానే ట్విటర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్.. శుక్రవారం మోదీకి స్వయంగా ఫోన్ చేశారు. 'ఎన్నికల్లో ఘన విజ యం సాధించిన నరేంద్రమోదీకి ఫోన్ చేసి అభినందనలు తెలియజేశాను. ఆయనో గొప్ప వ్యక్తి. భారత ప్రజలకు ఓ మంచి నాయకుడు. మోదీ ఉండటం వారి అదృష్టం' అని ట్రంప్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్, మోదీ జూన్‌లో సమావేశం కానున్నట్లు శ్వేత సౌధం విడుదల చేసిన అధికారిక ప్రక టనలో పేర్కొంది. వచ్చే నెలలో జపాన్‌లో జరగనున్న జి-20 దేశాల సదస్సులో భాగంగా వీరి భేటీ జరగనుంది. ట్రంప్.. మోదీకి ఫోన్ చేసినప్పుడు ఈ సమావేశంపై వీరిద్దరూ ఓ అంగీకారానికి వచ్చినట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. జూన్ 28-29న జి-20 దేశాల సదస్సు జరగనుంది.

**మెక్రాన్ అభినందనలు.. :** సార్వత్రిక ఎన్నికల్లో భాజపా విజయంతో మోదీకి ప్రపంచ దేశాధినేతల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్ కూడా మోదీకి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇరు దేశాల భద్రతను బలోపేతం చేసేందుకు, ప్రపంచంలో స్థిరత్వాన్ని సాధించేందుకు భారత్‌తో కలిసి పనిచేస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు తెలిపారు.

# చరిత్ర సృష్టించిన 'స్పేస్‌ఎక్స్'



కాలిఫోర్నియా: అమెరికాకు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒకేసారి 60 ఉప గ్రహాలను నింగిలోకి ప్రయోగించింది. ఫాల్కన్-9 అనే రాకెట్ ద్వారా ఈ ప్రయోగం చేపట్టారు. ఫ్లోరిడాలోని కేప్ కనర వల్ నుంచి 60 ఉపగ్రహాలను ప్రయోగించారు. ఈ శాటిలైట్స్ ద్వారా ఇక నుంచి హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అంద నున్నాయి. స్టార్‌లింక్ నెట్‌వర్క్‌లో భాగంగా సుమారు 12వేల స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలోకి పంపాలని ఎలన్ మస్క్ కంపెనీ భావిస్తోంది. ఇంటర్నెట్ సేవల కోసం స్పేస్‌ఎక్స్ సంస్థ ప్రైవే టుగా శాటిలైట్‌లను ప్రయోగిస్తుంది.

# ఎవరెస్ట్‌పై ట్రాఫిక్ జామ్.. ఇద్దరి మృతి

కఠ్మాండు: ఎవరెస్ట్ పర్వతంపై ట్రాఫిక్ ఏంటని ఆలోచిస్తున్నారా? మీరు చదివింది నిజమే..! ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన పర్వతం మౌంట్ ఎవరెస్ట్ అనే విషయం మీలో చాలా మందికి తెలిసిందే. ఈ పర్వతాన్ని అది రోహించడానికి ఎంతోమంది పర్వతారోహకులు ఆసక్తి చూపిస్తూంటారు. అయితే తాజాగా వివిధ దేశాలకు చెందిన 200 మంది పర్వతారోహకులు ఒకేసారి మౌంట్ ఎవరెస్ట్ ఎక్కడానికి ప్రయత్నించారు. ఒకేసారి వందల సంఖ్యలో ట్రెక్కర్స్ రావడంతో.. పర్వత శిఖరానికి చేరుకునేమార్గంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో గంటలపాటు ముందుకు వెళ్లలేక, వెనక్కు వెళ్లలేక క్యూలో వేచి ఉన్నారు. ఈ విషయాన్ని పర్యాటకశాఖకు చెందిన అధికారి జ్ఞానేంద్ర శ్రేష్ఠ తెలిపారు. వసంత రుతువు కావడంతో ప్రభుత్వం 381 మందికి పర్వతాన్ని అధిరోహించడానికి అనుమతి ఇచ్చింది. ఈ కారణంగానే వందలాది మంది ఒకేసారి పర్వతంపైకి చేరుకోడానికి ఆసక్తి కనబర్చారు. ప్రతి ఏడాది మార్చి నుంచి జూన్ వరకు మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించే వారి సంఖ్య వందల్లో ఉండటం విశేషం. ఇదిలా ఉంటే... 1953 నుంచి ఇప్పటివరకు 4,400 మందికిపైగా మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారు.



**ఇద్దరి భారతీయుల మృతి:** ఓవైపు ట్రాఫిక్ జామ్ ఎక్కువవగా... దురదృష్టం కొద్దీ అక్కడి వాతావరణం ఒక్క సారిగా మారిపోయింది. మంచుతో కూడిన గాలులు ప్రాణాలు తీస్తున్నాయి. శిఖ రాన్ని అధిరోహించి తిరిగి కిందకి వస్తున్న భారతీయ మహిళ కల్పనా దాస్(52) అనే చనిపోయారు. మరో భారతీయుడు నిహాల్ భగవాన్(27) కూడా అదే విధంగా మృతిచెందారు. ఆయన కిందకి వస్తున్నప్పుడు దాదాపు 12 గంటల పాటూ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. చివరకు చనిపోయారు.

# కడుపులో కత్తులు.. చెంచాలు.. బ్రష్‌లు..!



సిమ్లా : కడుపునొప్పితో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తిని పరీక్షించిన వైద్యులు అవాక్కయ్యారు. అతని కడుపులో 8 చెంచాలు, 2 బ్రష్‌లు, 2 స్క్రూ డ్రైవర్లు, ఓ కత్తి, డోర్‌లాచ్ ఉన్నట్లు గుర్తించి చికిత్స అందించారు. ఈ వింత ఆపరేషన్ హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలోని శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వ ఆసుప్రతిలో జరిగింది. కరణ్‌సేన్(35) అనే మానసిక స్థితి సరిగ్గా లేని ఆ రోగి.. కొద్ది రోజుల క్రితం తీవ్ర కడుపునొప్పితో బాధపడు తుండగా.. కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ఆసు పత్రికి తీసుకెళ్లారు. అక్కడ కరణ్‌సేన్ కడుపులో కత్తి ఉన్నట్లు గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కరణ్‌సేన్‌ను పరిశీలించి పరీక్షలు జరిపిన వైద్యులు.. అతని కడుపులో ఒక్క కత్తే కాకుండా ఇతర వస్తువులు ఉన్నాయని గుర్తించి షాకయ్యారు.వెంటనే ముగ్గురు సర్జన్స్ 4 గంటలపాటు శ్రమించి అతని కడుపులోని వస్తువులను తొలగించారు. ఇది వైద్యచరిత్రలోనే అత్యంత అరుదైన ఘటనగా అభివర్ణించారు. దీనికి గల కారణాన్ని తెలుసుకున్న వైద్యుల బ ృందం.. మాములు మనుష్యుల ఎవరు ఇలా మెటాలిక్ వస్తువులను తినరని, అతను మాన సిక అనారోగ్యంతో బాధపడుతున్నాడు కాబట్టి వాటిని ఆహరంగా తీసుకున్నాడని తెలిపారు. ప్రస్తుతం ప్రాణ పాయం నుంచి బయటపడ్డారని, అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

## సమకాలి సమయం

### 'సృష్టి శోకం'

వారి పరిపాలన అలానే ఉంటుంది
మార్పులు - చేర్పులుండవు
వారి పరిపాలనలో...హాని చెయ్యని జంతువేది?
హాని పొందని జంతువేది?
ఈశ్వరుని ఆజ్ఞ లేనిదే
చీమైనా కుట్టదందురు ...వారి
పూర్తిగా చావనివ్వరు
పూర్తిగా బ్రతకనివ్వరు
చావూ-పుట్టుకలేని
స్వర్గసీమలో ఉంచనివ్వరు
ఎండలకు-వానలకు ప్రాణాలు
అల్లకల్లోలం జేయుచుందురు ...వారి
అడవుల్లో జంతువులను ఆకలి అనే
ఆవేదన సృష్టించి ఒక జంతువుని
ఇంకొక్క జంతువు బలి తీసుకొనునట్లు చేతురు
బాహ్య ప్రపంచంలో మనుష్యలను ఆకలిని, కోరికలను
సృష్టించి ఒకర్ని-ఒకరు మోసం చేయునట్లు చేతురు
నీటిలో జలచరములను ఆకలి సృష్టించి
ఒకదానిని ఒకటి చక్షించినట్లు చేతురు ...॥వారి॥
జీవి చస్తే కాల్చి బూడిద చేయుటకన్నా!
జీవి చస్తే భూమిలో పాతి మట్టి చేయుటకన్నా!
ఒక జంతువు కాహార్యం అగుట మిన్నయని
ఆ, భగవంతుడు జంతువులను అలా చేస్తున్నాడు కాబోలు ...వారి
నీ ఆకలికి వేరే జంతువో! వృక్షమో! కావాలిగదా!
మరి ఆ జంతువు ఆకలికి నువ్వో! ఇంకొక్క జంతువో!
కావాలిగదా!
నువ్వు-నీలాంటి వాళ్లు చిరంజీవిగా భువిపై ఉంటే
రాబోయే తరంవారి గతి భువిపై ఏది?
అందుకే
నీ వ్రాత వ్రాసింది ఒకరు
నీచే చేతలు చేయించింది ఒకరు
నీ కాలం మూడిందని ప్రాణం తీసుకుపోయింది ఒకరు ...॥వారి॥
నన్ను పుట్టించమన్నానా!
నన్ను చంపమన్నానా!
మధ్యన కన్ను నానా పాట్లు పెట్టమన్నానా!
అని గోడు పెట్టుకున్నా! ఆలకించరే- కన్పించరే
ఏ రాయినో! పుట్టనో! చెట్టునో! చెప్పుకోవాలే తప్పా!
ఇక స్ట్రయిక్‌లు, సమ్మెలు - ఏం చెయ్యగలరు ...॥వారి॥

... కవితా రచన
యల్.సిద్ధు

## పంచాంగం

| మాసం : వైశాఖ తిథి : సప్తమి ఉ.7.27; ధనిష్ఠ ప.12.15; రా.వ.8.14ల 10.00. | ఆదివారం 26-05-2019 |
|---|---|

a **మేషం :** వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం అర్థిస్తారు. b **వృషభం :** వ్యవసాయ, ఎగుమతి, దిగుమ తులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసి వస్తుంది. పాత రుణాలు తీరుస్తారు. c **మిథునం :** స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం. d **కర్కాటకం :** రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం. e **సింహం :** కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి. f **కన్య :** బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం. ఏదైనా స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరి కొంత కాలం వాయిదా వేయడం మంచిది. g **తుల :**మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. h **వృశ్చికం :** క్రీడల పట్ల ఆసక్తి పెరు గును. మీ శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, i **ధనుస్సు :** ప్రముఖుల సహకారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలు స్తారు. j **మకరం :** దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం. k **కుంభం :** మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. L **మీనం :**నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం.



# రామాయణం: సీతాదేవి వ్యక్తిత్వం.. ప్రత్యేకత

## సంకీర్తన

'క్షమ..దయ...ధైర్యం...వివేకం...ఆత్మాభిమానం కలబోసిన ఉదాత్తమైన స్త్రీ పాత్ర సీత'. సతీ లేనిదే రామాయణం లేదు. సీత లేకుండా రాముని జీవితాన్ని అసలు ఊహించలేము. కాబట్టే రామాయణ ఇతిహాసంలో ఆమె పాత్రపై ఎందరో మహానుభావాలు మరియు మేధావులు పరిశోధనలు కూడా చేశారు. సీతలోని సుగుణాలు నేటి మగువలకు ఎంతో ఆదర్శం. ఆమె చరితం ఓ స్ఫూర్తిదాయకమైన కథాసాగరం. రామాయణంలో ఏ ఘట్టం తీసుకున్నా సీత గుణగుణాలు ప్రతి ఒక్కరికీ ఎంతో ఆదర్శప్రాయంగా నిలుస్తాయి... ధర్మమూర్తి: సీత ఒక ఇల్లాలిగా తన భర్త బాధ్యతలో, కర్తవ్య దీక్షలో తను కూడా పాలుపంచుకొని ఆదర్శ గృహిణిగా మారిన మహాసాధ్వి సీతాదేవి'. రాముడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి అరణ్యవాసానికి వెళ్లినప్పుడు తన భర్త అడుగుజాడల్లో తనూ నడిచి, అతని కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి సిద్ధమైన ధర్మపత్నిగా తన ధర్మాన్ని నిర్వర్తించింది. దయాశీలి: పేదవారిని ఆదరించి అన్నం పెట్టాలన్న దయాగుణం గల స్త్రీమూర్తి సీత. అదే భావనతో తనింటికి మారువేషంలో బిక్షాటన వచ్చిన రావణుడికి లక్ష్మణరేఖ దాటి మరీ భిక్షం వేసిన దయామూర్తి ఆమె. తన రక్షణ కోసం పెట్టుకున్న నియమం కన్నా దానమే గొప్పదన్న నీతిని ఆమె ఈ సందర్భంలో వెల్లడిస్తున్నది. ధైర్యశాలి: పాతివ్రత్య నిరూపణ కోసం సీతను అగ్నిప్రవేశం చేయమని రాముడు అడిగినప్పుడు ధీరత్వంతో ఆ పనికి సిద్ధమైన ధైర్యశాలి సీత. రాముని మాటలు ఆమె గుండెను గాయపరిచినా సహనంతో భరించింది. తానే తప్పు చేయలేదన్న ఆమె ఆత్మవిశ్వాసం చివరికి నిందారోపణ చేసిన వారిని సైతం తలదించుకునేలా చేసింది. అభిమానవతి: సీతకు ఆత్మాభిమానం ఎక్కువ. చిత్రకూటానికి సీతారాములు వచ్చారని తెలిసి, ఆమె తండ్రి జనకుడు వారిని కలిసి వనవాసం పూర్తయ్యేదాకా మిథిలానగరానికి వచ్చి తనతో పాటు ఉండమని కోరినప్పుడు, ఆ మాటలను సున్నితంగా తిరస్కరించిన ఆత్మాభిమాని సీత. మెట్టినింటికొచ్చాక ఎన్ని విషమ పరిస్థితులెదురైనప్పటికీ తమే పరిష్కరించుకోవాలి గానీ, పుట్టింటి వారిని ఇబ్బంది పెట్టకూడదన్న అభిమానవతి సీత. జంతు ప్రేమికురాలు: ప్రకృతి మీద, పశుపక్ష్యాదుల మీద ఎనలేని ప్రేమ కలిగిన స్త్రీమూర్తి సీత. అదే ప్రేమతో అందమైన జింకను తన కోసం తీసుకురమ్మని భర్తను అభ్యర్థిస్తుంది సీత. వివేకవంతురాలు: రావణాసురుడు తనను అపహరించి తీసుకెళ్లిపోతున్నప్పుడు, రాముడికి తన ఆనవాళ్లు చిక్కడం కోసం బంగారునగలను నేల మీద జారవిడిచిన వివేకవంతురాలు సీత. ప్రేమమూర్తి: సీతకు రామునిపై ఎంతటి ప్రేమానురాగాలంటే..ఆ ప్రేమలో తనను తానే మైమరిచిపోయేది. రావణుడి చెరలో బందీగా ఉండి కూడా నిత్యం శ్రీరామనామస్మరణ చేస్తూ అను క్షణం పతి క్షేమాన్ని కోరేది. చైతన్యశీలి: సీత ఎంత చైతన్యశీలి అంటే అపాయంలో కూడా భయంతో ఆమె శత్రువులకు లొంగలేదు. రావణుడు సీతను బెదిరించి, తన వశం కావాలని ఆదేశించినప్పుడు, ఒక గడ్డిపరకను అడ్డంగా పెట్టుకొని నువ్వు నాకు దీనితో సమానం అని చెప్పకనే చెప్పి అతని ధర్మహీనతను ప్రశ్నించిన ప్రజా వంతురాలామె. క్షమాగుణం: రాక్షస సంహారం తర్వాత సీతను అశోకవనం నుంచి విడిపించి తీసుకువెళ్తున్న సమయంలో, తను బందీగా ఉన్నప్పుడు ఆ వనంలో తనను మాటలతో హింసించిన రాక్షసులకు ఏ కీడు తల పెట్టవద్దని, వారు స్వామిభక్తితో తమ బాధ్యతను మాత్రమే నిర్వర్తించారని హనుమంతునితో చెప్పిన క్షమాగుణం సీత సొంతం. ఆదర్శమూర్తి: అడవిలో ఆశ్రమవాసిగా కాలం గడుపుతూ కూడా తన కుమారులను ప్రయోజకుల్ని చేయాలని ఎల్లవేళలా తపిస్తూ, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడం ఆమె ఉత్తమ పెంపకానికి నిదర్శనం.




# ఘనంగా స్వేరో విక్టర్ వేడుకలు



విక్టరీడే వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

నర్సీపట్నం : నర్సీపట్నం ఎన్టీఆర్ మినీస్టేడియంలో శనివారం బట్టా నాగరాజు, కొల్లి గంగాధర ఆధ్వర్యంలో విక్టరీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరో సర్కిల్ సొసైటీ జిల్లా గౌరవ సలహాదారు బట్టా నాగరాజు మాట్లాడుతూ అనగారిన జాతుల పిల్లలను అందటం ఎక్కించాలంటే అవకాశాలు కల్పిస్తే ఆకాశమే హద్దుగా విజయం సాధిస్తారని ప్రపంచానికి చాటి చెప్పిన అధికారి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్(ఐపిఎస్) అని అన్నారు. ప్రపంచంలో ఎత్తైన పర్వత శిఖరాన్ని స్వేరోల పాదాక్రాంతం చేసి ప్రపంచానికి స్వేరో పవర్‌ను పరిచయం చేసిన గొప్ప విప్లవవాది 2014 మే 25న గురుకులాల ముగ్గుబిడ్డలు పూర్ణ, ఆనంద్‌ల విజయం సాధించిన రోజు అన్నారు. మంచు పర్వతం, అంబేద్కర్, శంకరన్‌ల చిత్రపటాలతో మురిసిపోయిన రోజు అని పేర్కొన్నారు. అదే స్వేరోల విక్టరీడే అని పేర్కొన్నారు. మేము సబ్బదండ జాతులం కాదు, స్వేరోలము అని నినాదించిన రోజు అని పేర్కొన్నారు. రైలు కూత విని ఎప్పటికైనా ఆ రైలు ఎక్కాలని కలలు కన్న పేద గిరిజన బాలిక పూర్ణ ఎవరెస్ట్ ఎక్కి గిన్నిసు రికార్డు ఎక్కిన రోజు అన్నారు. ఖదాంతర ఖ్యాతుల సాధనకు చిరునామాగా మారిన స్వేరోలు ప్రతీ ఏటా మే 25న విజయోత్సవ దినం విక్టరీడేగా జరుపుకోవడం ఒక సాంప్రదాయమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కోచ్ అబ్బు, పిల్లలు పాల్గొని విక్టరీడే ప్రాముఖ్యతను అందరికి తెలియజేశారు.

# నునపర్తి విద్యార్థిని ప్రతిభ



అచ్యుతాపురం : పెసాపాలో క్రీడలో నునపర్తికి చెందిన విద్యార్థిని వెన్నెల షర్మిశ్రీ ప్రతిభ చూపింది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో ఈనెల 17 నుంచి 21 వరకు జరిగిన ఏసియన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించిన ఈమె బంగారం, రజత పతకాలు పొందింది. ఏపీ నుంచి 10మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనగా షర్మిశ్రీ సీనియర్, జూనియర్ విభాగాల్లో ప్రతిభ కనబరచి పతకాలను సాధించింది. ఈ విద్యార్థినిని పెసాపాలో సంఘం కార్యదర్శి చేతన్, ఏపీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు అభినందించారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన ఈమెకు పెసాపాలో క్రీడా సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, బాలిక తండ్రి వెన్నెల అప్పలనాయుడు, తల్లి లక్ష్మి మాజీ సర్పంచి రెడ్డి అప్పలనాయుడు తదితరులు స్వాగతం పలికి అభినందించారు.

# అన్నంరెడ్డి అధీప్‌రాజ్‌కు ఘన స్వాగతం పలకాలి

## జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము



సబ్బవరం : నూతనంగా వైసిపి ఎమ్మెల్యేగా పెందుర్తి నియోజకవర్గానికి ఎన్నికైన అన్నంరెడ్డి అధీప్‌రాజ్‌కు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆర్.ఆర్.వెంకటాపురం అధీప్‌రాజ్ వస్తున్నందున ఆయనకు ఘన స్వాగతం పలకాలని వైఎస్సార్ బిసి సెల్ అధ్యక్షతన కొటాన రాము మండల పార్టీ అధ్యక్షులు తుంపాల అప్పారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక వైసిపి కార్యాయంలో శనివారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు తుంపాల.అప్పారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

పెందుర్తి నియోజకవర్గంలో అన్నంరెడ్డి అధీప్‌రాజ్ అఖండ విజయం సాధించి విజయ ఢంకా మ్రోగించారన్నారు. సబ్బవరం మండలంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి పార్టీకి 9 వేలు పైచిలుకు వచ్చిందన్నారు. దీనికి పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషి వల్ల ఇంత మెజార్టీ వచ్చిందని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. మండల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ప్రమాణ స్వీకారం అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నవరత్న పథకాలను తూచా తప్పకుండా అమలు జరిగేలా చూస్తామని వారు ప్రజలకు హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి వనం అచ్చెంనాయుడు , మండల సముద్రం, కొటాన కోటయ్య, ధనిమరెడ్డి శ్రీనువాసరావు, కర్రి బాబు, గొర్లె అచ్చెంనాయుడు, మళ్ల కోటి, దాసరి నరశింహులు, వడ్డాది అప్పలరాజు, శరగడం రాము, బొడ్డేడ మహలక్ష్మి నాయుడు, బొకం రామునాయుడు, కాపుశెట్టి శేషు, ఎల్.కేశవరావు, పరవాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న గెలుపే మా ధ్యేయం



**- కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు ధన్యవాదములు**

**- తోట వాణి, ఎంపీ తోట నరసింహం**

పెద్దాపురం : అఖండ మెజార్టీతో జగన్మోహనరెడ్డిని గెలిపించిన ప్రజలకు కాకినాడ ఎంపీ తోట నరసింహం ధన్యవాదాలు తెలిపారు. శనివారం సాయంత్రం పార్టీ నాయకుడు గాలి రామారావు నివాసంలో అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందిన తోట వాణితో కలిసి, విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరసింహం మాట్లాడుతూ, పోరాటంలో గెలుపు, ఓటములు సహజమని, అతి తక్కువ సమయంలో టీడీపీతో పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందినప్పటికి, వాణి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళల, అన్ని అభివృద్ధి పనులకు అందుబాటులో ఉండడం జరుగునని అన్నారు. జగన్ ప్రకటించిన నవరత్నాలు అందరికి అందే విధంగా వాణి కృషి చేయగలరని నరసింహం తెలిపారు. పెద్దాపురం వైయస్ ఆర్‌సీపీ ఇన్‌ఛార్జిగా తోట వాణి వుండడం జరుగునని తెలిపారు.

వాణి మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో 151 మంది శాసనసభ్యుల విజయం సాధించిన వైఎస్సార్‌సీపీకి, నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో నేను స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికి, నాకు సహకరించిన నాయకులు, కార్య కర్తలు, ప్రజలు, అభి మానులకు వాణి ధన్యవాదాలు తెలిపారు. నియోజక వర్గంలో ఎల్లవేళల అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తానని వాణి అన్నారు. రానున్న రోజులలో నాయకులు, ప్రజలు, పెద్దల సహకారంతో ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని వాణి అన్నారు.

ఈ సమావేశంలో గాలి రామారావు, కనకాల సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్ మృత్యుంజయరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీతోనే

# మత్స్యకారులు అభివృద్ధి

అచ్యుతాపురం : వైసీపీతోనే మత్స్యకారులుతో పాటు అన్ని వర్గాలు అభివ ృద్ధి సాధ్యమవుతుందని పూడిమడక వైసిపి నాయకులు అన్నారు . పూడిమడక గ్రామంలో యలమంచిలి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే గా కన్నబాబురాజు ఎన్నికవడంతో శనివారం మండలంలో పూడిమడక గ్రామంలో వైసిపి నాయుకులు సమావేశం నిర్వహించి కన్నబాబురాజుకు అభినందనలు తెలిపారు .పూడిమడక గ్రామం నుండి వైసీపీకి 550 మెజార్టీ వచ్చినందుకు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

# యానాం లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక



యానాం : 2019-20 సేవా సంవత్సర కాలానికి గాను యానాం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా లయన్ వంకాయల నరేంద్ర, కార్యదర్శిగా లయన్ పడాల గోపాలం, కోశాధికారిగా లయన్ అద్దేపల్లి కృష్ణ, పరిపాలనాధికారిగా లయన్ కాపగంటి ప్రవీణ్, సేవా విభావ ఛైర్‌పర్సన్‌గా లయన్ పెద్దిరెడ్డి ఉమా మహేశ్వరరావు, ఎల్‌సిఐఎఫ్ కో ఆర్డినేటర్‌గా లయన్ చిక్కాల నరసింహమూర్తి, మార్కెటింగ్ & కమ్యూనికేషన్ ఛైర్‌పర్సన్‌గా లయన్ మాజేటి సత్యభాస్కర్ తదితరులు ఎంపికయ్యారు.

వీరిని యానాం లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు, క్లబ్ మెంబర్‌షిప్ ఛైర్‌పర్సన్ మరియు పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు అభినందించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- నూతన ప్రభుత్వానికి వినతులు - నేటి నుంచి విజేతలతో మీట్ ది ప్రెస్ కార్యక్రమాలు**

**- జూన్ 9న మీడియా అవార్డులు - ఉపకార వేతనాలు పంపిణీ**



విశాఖపట్నం : జిల్లాలో జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యవర్గం నిర్ణయించింది. ఈ మేరకు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతన శనివారం కార్యవర్గ సభ్యులు ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని, అందుకు తగ్గట్టుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, నూతన మంత్రులకు వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించామని అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి ఎస్.దుర్గారావులు తెలిపారు. దీంతో పాటు హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా కార్డుల పాలసీలను రెన్యువల్ చేయాలని కోరుతామన్నారు. ఇక నూతనంగా గెలుపొందిన విజేతలతో ఆదివారం నుంచి మీట్ ది ప్రెస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వీరు వివరించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు కేటాయించిన సమయాలను బట్టి వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. జూన్ 9న సుమారు 150 మంది జర్నలిస్టుల పిల్లలకు ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేరోజు వివిధ కేటగిరీల్లో ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన జర్నలిస్టులకు మీడియా అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమాలు జూన్ 9 ఉదయం నుంచి సాయంత్రం వరకు వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో నిర్వహిస్తామన్నారు. కావున ఆయా కార్యక్రమాలను వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సభ్యులంతా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మీడియా అవార్డుల కమిటీ ఛైర్మన్ ఆర్.నాగరాజు పట్నాయక్, టి.నానాజీ, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కోశాధికారి పి.ఎన్.మూర్తి, కార్యవర్గ సభ్యులు ఎంఎస్ఆర్ ప్రసాద్, గిరిబాబు, గయాజ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రోగ్రాం అధికారి భాగ్యలక్ష్మికి అభినందనలు



ములగాడ: ఈనెల 20 21 22 తేదీలలో విజయనగరంలోని సన్ స్కూల్లో జాతీయ సేవా పథకం మరియు యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయనగరం జిల్లాలో జాతీయ ప్రోగ్రాం అధికారులకు కేమార బాలల సమస్యలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథకం విశాఖపట్నం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ పి ఎస్‌భాగ్యలక్ష్మి రిసోర్స్ పర్సనల్ గా వ్యవహరించి పలువురు అధికారులతో అభినందనలు అందుకున్నారు ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ హరినాథ్ మాట్లాడుతూ జాతీయ సేవలో ముందుండి ఎంతోమందికి అధికారులకు పలు సూచనలు ఇచ్చి ముందుకు నడిపిస్తున్న భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం భాగ్యలక్ష్మి కు ప్రశంసా పత్రాన్ని అందించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో విజయ నగరం పోగ్రామ్ అధికారులు యూనిసెఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**O.S.654/2018**

**Between :**

**Dovllipilli Dasu ...Plaintiff**

**And**

**Sri Jerripothula Neelakanteswara Rao ...Defendant**

**SUMMONS**

**To,**

**THE DEFENDANT:**

**Sri. Jerripothula Neelakanteswara Rao,**
**S/o.Jerripothula Madhava Rao,**
**Hindu, aged 55 Years,**
**R/at.D.No.49-49-8/9-2, Santhipuram,**
**Visakhapatnam-16**

The notice that the above O.S filed by the plaintiff for claiming suit amount The same stood posted to on **07-06-2019** for your appearance on that day you should attend the court in person or through Advocate at **10:30 A.M** failing which the matter will be decided in your absence.

**(By Order of the Hon'ble Court)**

**S.N.K. MAHANTHI,**
**O.VARALAKSHMI,**
**Advocates**
**Flat No.2, City View Apartments,**
**Ramnagar, Visakhapatnam-2**
**Ph: 2525100**

# వైభవంగా అన్నమయ్య 611వ జయంతి

**- తి.తి.దే. నుంచి వచ్చిన12వ తరం వారసుడు తాళ్లపాక హరినారాయణాచార్యులు**

**- తీరంలో హోరెత్తిన అన్నమయ్య సంకీర్తనలు, కనువిందుగా కూచిపూడి ప్రదర్శనలు**



విశాఖపట్నం : సాగర తీరం ఆధ్యాత్మిక ద్వారమైంది. భక్తి సంకీర్తనలు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుడి(అన్నమయ్య) 611వ జయంతి సందర్భంగా సబ్‌మెరైన్ మ్యూజియం ఎదురుగా ఉన్న అన్నమయ్య మంటపంలో శనివారం కోలాహలంగా మారింది. తిరుపతికి చెందిన శ్రీ వేంకట అన్నమాచార్య ట్రస్ట్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉదయం పంచామృతాభిషేకం, సాయంత్రం అన్నమయ్య సంకీర్తనల గాన కచేరీ, కూచిపూడి నాట్య ప్రదర్శనలకు భక్తులు విశేష సంఖ్యలో హాజరై అన్నమయ్య స్ఫురణలో పునీతమయ్యారు. సుప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసులు డాక్టర్ ద్వారం వీజీకే త్యాగరాజు అన్నమయ్య సంకీర్తనామృత ధారలు కురిపించి సంగీత ప్రియుల్ని ఆనంద డోలికల్లో తేలియాడించారు. గురు శృతితో ఆయన సంగీత కచేరీకి శ్రీకారం చుట్టారు. హరి అవతారమే..., అప్పని వరప్రసాది..., కన్నులెదుటిదే..., కదిరి నరసింహుడు.., అభయదాయకుడా..., ఆడరో పాడరో.... గోవింద గోవింద.. వంటి కృతులు ఆహూతుల హర్షధ్వానాలందకున్నాయి. చక్కని తల్లికి ఛాంగుభళా..., కదిరి చనవుల.., తందనానా అహి.., చూడరమ్మ సతులారా... వంటి చక్కటి సంకీర్తనలతో త్యాగరాజు తన శిష్య బృందం ద్వారం వి.ఎన్. ప్రియ భావన, సరస్వతుల భవ్య సాయిలతో కలసి హృద్యంగా ఆవిష్కరించి హర్షధ్వానాలందుకున్నారు. వామెలీనంపై వి. గాయిత్రి విభావరి, మృదంగంపై వి. వైభవ్ చక్కటి వాద్య సహకారమందించి కచేరీని ఆద్యంతం రక్తికట్టించారు. కట్టెదుట వైకుంతము..., ముద్దుగారే యశోద..., నారాయణతే నమో నమో.., శ్రీమన్నారాయణ..., భావములోన భాగ్యములోన.., అదివో అల్లదివో శ్రీహరివాసము.. ,అలరులు కురియగ... తదితర అన్నమాచార్య కృతులకు తగ్గట్టుగా సీతంశెట్టి వినిత కూచిపూడి ప్రదర్శనలు ప్రేక్షకుల మన్ననలందుకున్నాయి. సాక్షాత్తూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో నిత్యం సుప్రభాతంలో మేలుకొలుపు, కల్యాణంలో కన్యాదానం, రాత్రి ఏకాంత సేవ కైంకర్యం స్వయంగా నిర్వహించే అన్నమయ్య 12వ తరం వాససులు శ్రీమాన్ తాళ్లపాక హరినారాయణాచార్యులు స్వామి స్వయంగా హాజరై కార్యక్రమంలో భక్తులకు అనుగ్రహ భాషణం చేయడం విశేషం. ముఖ్య అతిథిగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు, శ్రీ కన్య గ్రూప్ సంస్థల అధినేత కేఎన్‌వీఎస్ గురుమూర్తి (శేషుబాబు), తాళ్లపాక స్వామీజీ సతీమణి గౌరీ ప్రసూన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఎంపీ రాజశేఖర్ చక్కటి వ్యాఖ్యానాలతో కార్యక్రమాన్ని రక్తికట్టించారు.

## 27న సత్యదేవుని హుండీల లెక్కింపు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు ఈ నెల 27వ తేదీన ఉదయం 7-30 ని.లకు తెరుచుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు నిర్ణయించడమైనది.కావున భక్తులకు,గ్రామస్థులకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు తెలియజేయడమైనది.

## పూడిమడకలో ఎక్కడ చూసిన చెత్తా చెదారంతో కంపు కంపు



అచ్యుతాపురం : మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో వీధిలలో ఎక్కడ చూసిన చెత్తా చెదారంతో కంపుకొడుతుంది . కొండపాలెం నుండి కడపాలెం వెళ్లేదారిలో , మార్కెట్ దగ్గర ఎక్కడ చూసిన చెత్తా చెదారం,మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్గంధం వెదజల్లడంతో ఆ ప్రాంతప్రజలు ,అటువైపు వెళ్లే పాదచారులు ,వాహనదారులు ముక్కున వేలువేసుకొని నాన ఇబ్బందులు పడుతున్నారు . ఇప్పటికైనా అదికారులు స్పందించి అంటురోగాలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు . కనీసం నాలుగురోజులకు ఒకసారైనా చెత్తను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## పంచాయతీ కార్యదర్శిగా సుబ్బారావు

రోలుగుంటః రోలుగుంట పంచాయతీ కార్యదర్శిగా సుబ్బారావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ భాస్కర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటి వరకూ దేవరాపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు గ్రేడ్2 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఈవోపిఆర్డి మల్లిఖార్జునరావుకు ఉత్తర్వులు అందజేసి విధుల్లో చేరారు. అధికారుల సూచనలతో సక్రమంగా విధులు నిర్వహించి మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం గ్రామ దేవతగా పూజలు అందుకొంటున్న శ్రీ శ్రీ శ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ నెల 25వ తేదీ శనివారం నుండి జూన్ 3వ తేదీ సోమవారం వరకు అమ్మవారి జాతర మహోత్సవాలు జరుగును.అదేవిధంగా 25వ తేదీ శనివారం రాత్రి 7:00 గం.లకు అమ్మవారి గరగలు తీయుట 31వ తేదీ శుక్రవారం సాయంత్రం 5:00 గం.లకు అమ్మవారి ఆలయం లో కుంకుమ పూజ కార్యక్రమం జరుగును.3వ తేదీ సోమవారం సాయంత్రం 4-00 గం.లకు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి సర్వదర్శనములు అనంతరం 11 -00 నుంచి అన్నదానం కార్యక్రమం జరుగును. అనంతరం రాత్రి 7:00 గం,, లకు అమ్మవారి భారీ ఊరేగింపు జరుగును.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం స్వామివారి ప్రాకారసేవ అత్యంత ఘనంగా జరిగింది.ఉదయం 8 గం.లకు స్వామి,అమ్మవార్లను పల్లకిలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ, పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్పేరో విక్టర్ వేడుకలు



నర్సీపట్నం: శనివారం నర్సీపట్నం ఎన్టీఆర్ మినీస్టేడియంలో బట్టా నాగరాజు, కొల్లి గంగాధర ఆధ్వర్యంలో విక్టరీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరో సర్కిల్ సొసైటీ జిల్లా గౌరవ సలహాదారు బట్టా నాగరాజు మాట్లాడుతూ అనగారిన జాతుల పిల్లలను అందటం ఎక్కించాలంటే అవకాశాలు కల్పిస్తే ఆకాశమే హద్దుగా విజయం సాధిస్తారని ప్రపంచానికి చాటి చెప్పిన అధికారి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్(ఐపిఎస్) అని అన్నారు. ప్రపంచంలో ఎత్తైన పర్వత శిఖరాన్ని స్వేరోల పాదాక్రాంతం చేసి ప్రపంచానికి స్వేరో పవర్‌ను పరిచయం చేసిన గొప్ప విప్లవవాది 2014 మే 25న గురుకులాల ముగ్గుబిడ్డలు పూర్ణ, ఆనంద్‌ల విజయం సాధించిన రోజు అన్నారు.

మంచు పర్వతం, అంబేద్కర్, శంకరన్‌ల చిత్రపటాలతో మురిసిపోయిన రోజు అని పేర్కొన్నారు. అదే స్వేరోల విక్టరీడే అని పేర్కొన్నారు. మేము సబ్బదండ జాతులం కాదు, స్వేరోలము అని నినాదించిన రోజు అని పేర్కొన్నారు. రైలు కూత విని ఎప్పటికైనా ఆ రైలు ఎక్కాలని కలలు కన్న పేద గిరిజన బాలిక పూర్ణ ఎవరెస్ట్ ఎక్కి గిన్నిసు రికార్డు ఎక్కిన రోజు అన్నారు.

ఖదాంతర ఖ్యాతుల సాధనకు చిరునామాగా మారిన స్వేరోలు ప్రతీ ఏటా మే 25న విజయోత్సవ దినం విక్టరీడేగా జరుపుకోవడం ఒక సాంప్రదాయమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కోచ్ అబ్బు, పిల్లలు పాల్గని విక్టరీడే ప్రాముఖ్యతను అందరికి తెలియజేశారు.

## గొలుగొండ ఎస్సైగా నారాయణరావు బాధ్యతల స్వీకరణ



గొలుగొండ: గొలుగొండ ఎస్సైగా ఎం. నారాయణరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ఉమామహేశ్వరరావు విశాఖ బదిలీ కాగా జికెవీధి ఎస్సైగా పని చేసిన నారాయణరావు గొలుగొండ ఎస్సైగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. దీనికి అందరి సహకారం కావాలన్నారు. గ్రామాల్లో పేకాట, జూదం వంటి ఆడితే చర్యలు తప్పవన్నారు. అలాగే గ్రామాల్లో ఎక్కడైనా నాటుసారా విక్రయాలు, బెల్టు షాపుల నిర్వహణ జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వాహనదారులు ఖచ్చితంగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. రికార్డులు లేకుంటే వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడినట్లు అయితే వారికి జైలు శిక్ష తప్పదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.

## రావులపాలెం ఎస్సైగా ఎమ్‌డి నసిరుల్లా



రావులపాలెం: రావులపాలెం ఎస్సైగా ఎమ్‌డి నసిరుల్లా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు స్టేషనులో ఎస్సైగా పనిచేసిన సిహెచ్ విద్యాసాగర్ బదిలీ కాగా ఆయన స్థానంలో నూతన ఎస్సైగా నసిరుల్లా బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ తాను ఏజన్సీ దుశ్చర్తిలో పనిచేస్తూ రావులపాలెం స్టేషన్‌కు బదిలీ అయ్యాయని, మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూస్తానని, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తాని తెలిపారు. అలాగే జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నవారించేందుకు తమ సిబ్బందితో కలసి ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎస్సైను స్టేషను సిబ్బంది, సిహెచ్ విద్యాసాగర్‌లు అభినందించారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో వైభవంగా ద్వజస్థంభం శంకుస్థాపన



గాజువాక: జీవీయంసీ 50వ వార్డులో అయ్యప్పస్వామి ఆలయంలో వైభవంగా ద్వజస్థంభం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఆలయ 5వవార్షికోత్సవం సంధర్భంగా ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా వైయస్ఆర్ సిపి నాయకులు దొడ్డిరమణ, ఎఐటియుసి నాయకులు డి. ఆదినారాయణలు పాల్గొని మాట్లాడుతూ ఆలయాభివృద్ధి తమవంతు సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. ఆలయం స్థాపన నుంచి గంగవరం ప్రజలు సుఖశాంతులతో వుంటున్నారని అందుకు కారణం అయ్యప్పస్వామి దీవెనెలని అన్నారు. అనంతరం ఘనంగా అన్నసమారాదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దలు రాఘవేంధ్రరావు, తుంపాలతాతారావు, అప్పలరాజు, కె.సత్యన్నారాయణ, చీకటి శ్రీను, పల్లేటి పోలయ్య, భక్తులు, గంగవరం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ గెలిస్తే బాగుండేది: జీవితా రాజశేఖర్



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రజలకిచ్చిన మాట జగన్ నిలబెట్టుకుంటారని, ఏడాదిలోనే ఆయన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకొస్తారని జీవిత, రాజశేఖర్ దంపతులు ఆశాభావం వ్యక్తంచేశారు. వైకాపా గెలుపులో తాము భాగస్వాములు కావడం అద ృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. తాము ప్రచారం చేసిన ప్రాంతాల్లో వైకాపా అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని హర్షం వ్యక్తంచేశారు. వైకాపా గెలుపును పురస్కరించుకొని హైదరాబాద్‌లో తమ ఆనందాన్ని వ్యక్తంచేసిన జీవితా రాజశేఖర్ దంపతులు.. దిల్లీలో మోదీని, రాష్ట్రంలో జగన్‌ను గెలిపించి ప్రజలు మంచి నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. అలాగే, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఓడిపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేసిన జీవిత రాజశేఖర్.. భీమవరంలో పవన్ గెలిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. అలాగే, తన కల్కి చిత్రంతో పాటు రెండో కుమార్తె శివాత్మిక నటించిన దొరసాని చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలిపారు.

## అంగన్వాడీ పాఠశాలలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు

### -అవకతవకలకు పాల్పడితే ఉపేంక్షించేదిలేదు

### -విజిలెన్స్ అధికారి నారీమణీ



గాజువాక: జీవీయంసీ 64వ వార్డు హైస్కూల్ రహదారీ సమీపంలో ఉన్న అంగన్వాడీ పాఠశాలలో శనివారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అంగన్వాడీ పాఠశాలలో అవకతవకలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో విజిలేన్స్ డీఎస్పీ శిరీషా ఆదేశాల మేరకు అధికారి నారీమణీ ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్బంగా నారీమణి మాట్లాడుతూ రికార్డుల ప్రకారం అంగన్వాడీ పాఠశాలలో 30మంది ఉండాలని అయితే ఆరుగురు కంటే ఎక్కువ కనబడడంలేదని, వేసవి సెలవులు కావడంతో ఉపాద్యాయులు అందుబాటులో లేకపోవడంవలన రికార్డులన్నీ పూర్తిగా పరిశీలించలేకపోతున్నట్లు తెలిపారు. ఉపాద్యాయులు వచ్చిన తరువాత రికార్డులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి, అవకతవకలు జరిగనట్లు తేలితే బాధ్యులపై చర్యలు తప్పని హెచ్చరించారు.



విశాఖ తూర్పు, ఉత్తరం నియోజకవర్గం ఎమ్మెల్యేలుగా ఎన్నికైన గంటా శ్రీనివాసరావు మరియు వెలగపూడి రామకృష్ణ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన వీటీమ్ చైర్మన్ వీరుమామా ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించి విశాఖ తూర్పు ఎమ్మెల్యేగా ఎన్నికైన వెలగపూడి రామకృష్ణ బాబును మరియు విశాఖ ఉత్తరం ఎమ్మెల్యేగా ఎన్నికైన గంటా శ్రీనివాసరావును సందర్భంగా విశాఖ కీర్తి మరింత పెంచేలా పనిచేసి, విశాఖ బ్రాండ్ ఇమేజ్ మరింత పెంచేలా పనిచేయాలని వీ టీమ్ చైర్మన్ వీరుమామ, ఉదయ్ రెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# వైకాపా ఘనవిజయంతో పార్టీ బాద్యత మరింత పెరిగింది

## అలా చేస్తే వాళ్లకు మనకు తేడా ఏముంది? రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి



అమరావతి : ప్రజల దీవెనతో సాధించిన ఘన విజయంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బాధ్యత మరింత పెరిగిందని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం ట్వీటర్ వేదికగా ఆయన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సంయమనం పాటించాలని కోరారు. ఐదేళ్ల నారాసుర పాలనలో వైఎస్సార్‌సీపీ సైనికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అందులో నుంచి పుట్టిన కసిని జగనన్నను మరింత బలోపేతం చేయడానికి ఉపయోగించాలని సూచించారు. మాటకు మాట, ప్రతీకారాలు మనకు, వాళ్లకు తేడా లేకుండా చేస్తాయన్నారు. మరో ట్వీట్‌లో.. వైఎస్ జగన్ పాలనలో ఉజ్వల ఆంధ్రప్రదేశ్ కల సాకారమవుతుందని, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు భవిష్యత్తుపై పూర్తి భరోసా కల్పిస్తూ రైతన్న కష్టాలకు కాలం చెల్లే రోజులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. నవరత్నాలతో ప్రతి పేదింటి గడప.. అభివృద్ధికి ఒక ప్రయోగశాలగా మారబోతోందన్నారు.

ఇంక అంతకు ముందు వైఎస్సార్‌సీపీ శాసనసభా పక్షం నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విజయసాయి రెడ్డి హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు. వైఎస్ జగన్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో న ర్వ తో ము ఖా భి వృ ద్ధి సాధిస్తుందని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపే శక్తిని జననేతకు ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నాని తెలిపారు.

# ఇంట్లో దూరిన దొంగలు.. ఇంటిని శుభ్రం చేసి వెళ్లిపోయారు.. వైరల్ స్టోరీ



దొంగలు ఇంట్లో దూరి ఏం చేస్తారు. ఇల్లును ఊడ్చేస్తారు కదా. అయితే.. మీరు చికెన్ బిర్యానీలో కాలేశారు. ఎందుకంటే.. అందరు దొంగలు ఒకేలా ఉండరు. అందరు దొంగలు ఇల్లును ఊడ్చేయరు. కొందరు ఇంటిని శుభ్రం చేసి కూడా వెళ్లిపోతారు. అవును.. నమ్మరా? నమ్మాల్సిందే. ఇటీవల కొందరు దొంగలు ఓ ఇంట్లో దూరి.. ఇంట్లో ఉన్న ఏ వస్తువునూ ముట్టుకోకుండా.. బాత్‌రూమ్స్, బెడ్‌రూమ్స్‌ను క్లీన్ చేసి.. వెళ్లిపోయారు. ఈ ఘటన యూఎస్‌లోని బోస్టన్‌లో చోటు చేసుకున్నది. బోస్టన్‌కు చెందిన రోమన్ అనే వ్యక్తి.. ఆఫీసుకు వెళ్లే ముందు ఇంటి వెనుక ఉన్న డోర్‌ను వేయడం మరిచిపోయాడట. అతడు ఆఫీసుకు వెళ్లాక.. కొందరు దుండగులు అతడి ఇంట్లో దూరారు. అయితే.. ఇంట్లోని ఏ వస్తువునూ వాళ్లు ఎత్తుకెళ్లలేదు. ఇంటినంతా శుభ్రం చేశారు. బాత్‌రూమ్స్‌ను కూడా వదల్లేదు. వాటిని కూడా శుభ్రం చేశారు. బెడ్‌రూమ్‌లో బెడ్‌ను కూడా మంచిగా అరేంజ్ చేశారు. చివరకు టాయిలెట్ పేపర్‌తో రోజ్ ఆకారంలో డెకరేట్ చేసి వెళ్లిపోయారు.

ఆఫీసు అయిపోయిన తర్వాత ఇంటికొచ్చిన రోమన్.. ఇల్లును చూసి ఆశ్చర్యపోయాడు. తన ఇల్లు ఇంత క్లీన్‌గా ఉండటం చూసి ఆశ్చర్యపోయాడు. తర్వాత చూస్తే.. ఇంటి వెనుక డోర్ తెరుచుకొని ఉంది. దీంతో ఎవరో వచ్చి ఇంటిని క్లీన్ చేశారని తెలుసుకున్నాడు. అయితే.. హౌస్‌కీపింగ్‌కు సంబంధించిన వ్యక్తులెవరైనా తప్పు అడ్రస్‌కు వచ్చి ఇలా తన ఇల్లు క్లీన్ చేశారేమో అని అనుకున్నాడట రోమన్. ఈ వింత ఘ్మ్టు త్న ఫేస్‌బుక్ ఖాతాలో షేర్ చేసుకున్నాడు. దీంతో నెటిజన్లు కూడా ఆ స్టోరీ చదివి ఆశ్చర్యపోతున్నారు. ఏది ఏమైతేనేం.. మనోడి ఇల్లును మాత్రం ఫ్రీగా క్లీన్ చేసి వెళ్లారు. అప్పుడప్పుడు బ్యాక్ డోర్ ఓపెన్‌లో పెట్టడం వల్ల ఇటువంటి లాభాలు కూడా జరుగుతాయా?

## ఇఫ్తార్ విందులో గిన్నిస్ రికార్డ్!

కిలోమీటర్ పొడవున ఏడురకాల వంటలతో విందు



దుబాయ్: రంజాన్ మాసంలో ముస్లిలు ఆచరించే ఉపవాసం తర్వాత ఇచ్చే ఇఫ్తార్ విందులో భారత్‌కు చెందిన ఓ చారిటీ సంస్థ గిన్నిస్ ప్రపం చ రికార్డు స స్రృష్టించింది. అబుదాబిలోని దుబాయ్ పారిశ్రామిక పార్కులో భారతీయులు నడిపిస్తున్న పీసీటీ హ్యుమానిటీ చారిటీ సంస్థ ఏడు రకాల శాఖాహార వంటలతో కిలోమీటర్ పొడవు న ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి ఈ ఘనతను సాధించినట్లు గల్ఫ్‌న్యూస్ శనివారం పేర్కొంది. శాఖాహారం ఆరోగ్యానికి మంచిదే కాకుండా, దీన్ని భుజించడం వల్ల జంతువధను అరికట్టవచ్చు. ఈ రికార్డు సాధించడంలో సాయపడిన అందరికీ కృతజ్ఞతలు అని చారిటీ వ్యవస్థాపకుడు జోగిందర్ సింగ్ సలారియా తెలిపారు.

## ఉడుత, పాము పోరాటం.. గెలుపు ఎవరిది? వైరల్ ఫోటో



ఉడుత, పాము పోరాడుకుంటే ఏది గెలుస్తుంది చెప్పండి. ఖచ్చితంగా పామే గెలుస్తుంది అంటారా? కానీ.. ఇక్కడ మాత్రం అంతా రివర్స్ అయింది. ఆ పోరాటంలో ఉడుతే గెలిచింది.

పామును తన పళ్లతో ఉడుత కసక్కున కొరికేసింది. మీరు పైన చూస్తున్న ఫోటో అదే.. ఆ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యూఎస్ఏ నేషనల్ పార్క్ సర్వీస్ ఆ ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేసింది. గ్వాడలుపె మౌంటెన్స్ నేషనల్ పార్క్‌లో ఆ ఘటన చోటు చేసుకున్నది.

ఆ ఉడుత సాధారణ ఉడుత కాదు. దాన్ని రాక్ ఉడుత అని పిలుస్తారు. అంటే అవి ఎక్కువగా రాళ్లలో నివసిస్తాయి. అయితే.. ఇవి చెట్ల ఆకులు, పళ్లు, గింజలు మాత్రమే తింటాయని అందరు అనుకుంటారు కానీ.. అవి పక్షుల గుడ్లను, బల్లులను, పాములను కూడా తింటాయట.

## ఎవరెస్టు శిఖరంపై ట్రాఫిక్ జామ్

హైదరాబాద్: ఎవరెస్టు శిఖరంపై ట్రాఫిక్ జామైంది. ఇది నిజమే. బుధవారం నాలుగవ క్యాంపు వద్ద ఒక్కసారిగా పర్వతారోహకులు స్తంభించిపోయారు. సుమారు రెండు వందల మంది ఒకే చోట ఆగిపోయినట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం ఈ పరిస్థితి ఎదురైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. 8848 మీటర్ల ఎత్తు ఉన్న శిఖరాన్ని ఎక్కేందుకు ఈసారి పర్వతారోహకులు ఎగబడ్డారు. అయితే సుమారు రెండు గంటల పాటు ఒక చోటు ట్రెక్కర్స్ అంతా వేచి ఉండాల్సి వచ్చింది. చాలా వరకు ట్రెక్కర్స్ ఒకేసారి రావడంతో.. ఎవరెస్టు శిఖరంపైకి చేరుకునేందుకు చాలా మంది ఆలస్యమైంది. 1953 నుంచి ఇప్పటివరకు 4400 మంది ఎవరెస్టు పర్వతాన్ని ఎక్కారు. ఈ ఏడాది 381 మంది పర్వతారోహణకు పర్మిషన్ ఇచ్చారు. ఈ మధ్యే కామి రీటా అనే నేపాలీ చరిత్ర స స్రృష్టించాడు. అతను ఎవరెస్టును 24వ సారి అధిరోహించిన విషయం తెలిసిందే.



# ఆట ముగించేదెవరు?



మహిళా ప్రధాన ఇతివృత్తాలు, ఛాలెంజింగ్ పాత్రలకు ప్రాముఖ్యతనిస్తూ సినిమాలు చేస్తున్నది తాప్సీ. ఆమె కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఓవర్. వైనాట్ స్టూడియోస్ పతాకంపై ఎస్.శశికాంత్ నిర్మిస్తున్నారు. అశ్విన్ శరవణన్ దర్శకుడు. జూన్ 14న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ సరికొత్త కథ, కథనాలతో తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. గేమ్స్ ఆడటంలో ఆనందాన్ని వెతుక్కునే ఓ యువతికి ఎదురైన అనూహ్య పరిణామాలతో ఉత్కంఠభరితంగా సాగుతుంది. రొటీన్‌కు భిన్నంగా హారర్ థ్రిల్లర్ ఇతివృత్తంతో దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. మా సంస్థలో ఇదివరకు వచ్చిన లవ్‌ఫెయిల్యూర్, గురు చిత్రాలకు మించి పెద్ద విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ఉంది. సెన్సార్ పూర్తయింది. యు.ఏ సర్టిఫికెట్ లభించింది అని తెలిపారు. తాప్సీ మాట్లాడుతూ కథ విన్నప్పుడే వినూత్నంగా అనిపించింది. కథాంశాల ఎంపికలో నా నిర్ణయాలు ప్రేక్షకుల ఆదరణ చూరగొంటున్నాయి. ఈ సినిమా కూడా వారి అంచనాలకు మించి మెప్పిస్తుందనే విశ్వాసం ఉంది. ఆనందోబ్రహ్మ తర్వాత నా సినిమాలపై ప్రేక్షకులు పెట్టుకున్న నమ్మకాన్ని ఈ చిత్రం నిలబెడుతుంది అని చెప్పింది. తాప్సీ నటన చిత్రానికి ప్రధానాకర్షణగా నిలుస్తుందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం:రోన్ ఎతాన్ యోహాన్, ఎడిటర్: రిచర్డ్ కెవిన్, మాటలు: వెంకట్ కాచర్ల, ఛాయాగ్రహణం: ఏ. వసంత్.

## రోజంతా ఏడ్చాను!



తమిళ సోయగం సాయిపల్లవి నటనకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అభియనపరంగా ప్రతి సినిమాలో పరిణితి కనబరుస్తూ ప్రశంసలందుకుంటున్నదీ అమ్మడు. అయితే తమిళంలో సూర్యతో కలిసి నటిస్తున్న తాజా చిత్రం ఎన్‌జికేలోని ఒక సన్నివేశంలో ఆమె నటన దర్శకుడు సెల్వరాఘవన్‌ను మెప్పించలేదట. ఆ సంఘటనతో తాను తీవ్రంగా కలత చెందానని, ఇంటికి వెళ్లి రోజంతా ఏడుస్తూ ఉన్నానని చెప్పింది.

సెల్వరాఘవన్ పనితీరు మిగతా దర్శకులందరి కంటే భిన్నంగా ఉంటుంది. సెట్‌ను ఓ దేవాలయంగా భావించాలని చెబుతుంటారాయన. ప్రతి సన్నివేశంలో పరిపూర్ణమైన అభినయాన్ని రాబట్టాలని తపిస్తారు. ఓ సీన్ చిత్రీకరణ సందర్భంగా నా నటన సెల్వరాఘవన్‌కు నచ్చలేదు. ఆ తర్వాత ఇంటికి వెళ్లి ఆ సంఘటన గురించి ఆలోచిస్తూ ఉద్వేగంలో ఏడ్చాను. నేను మంచి నటిని కాను.

మెడిసిన్ చేశాను కాబట్టి తిరిగి వైద్యం మీద దృష్టిపెడతా అని అమ్మతో చెప్పాను. మరుసటి రోజు షూటింగ్‌లో ఆ సీన్‌ను తొలిటేక్‌లోనే ఓకే చెప్పడంతో నాకు ఆశ్చర్యమేసింది.

మా అమ్మ సెల్వరాఘవన్‌కు ఫోన్ చేసి ఇంట్లో జరిగిన విషయాన్ని చెప్పిందనుకున్నాను. అయితే అలాంటిది ఏమీలేదని, పర్‌ఫార్మెన్స్ నచ్చడంతోనే సీన్‌కు ఓకే చెప్పానని సెల్వరాఘవన్ నాతో అన్నారు. అప్పుడు కొంచెం రిలాక్స్‌గా ఫీలయ్యాను అని చెప్పింది సాయిపల్లవి. ఎన్‌జికే చిత్రం ఈ నెల 31న ప్రేక్షకులముందుకురానుంది.

# చిత్రభాను

## వెంటాడే చరిత్ర



ఆరు వందల ఏళ్ల క్రితం ఓ రాజు చేసిన తప్పు తర్వాత తరాల్ని ఎలా వెంటాడింది? ఓ విగ్రహం కారణంగా కొందరి జీవితాలు ఎలాంటి మలుపులు తిరిగాయి? అన్నది తెలియాలంటే మా సినిమా చూడాల్సిందే అంటున్నారు సూర్య ఎం.ఎస్.ఎన్. ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం సువర్ణ సుందరి. చరిత్ర భవిష్యత్తును వెంటాడుతోంది ఉపశీర్షిక. జయప్రద, పూర్ణ, సాక్షిచౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఎమ్.ఎల్.లక్ష్మి నిర్మిస్తున్నారు. ఈ నెల 31న విడుదలకానుంది. సెన్సార్ పూర్తయింది. యు.ఏ సర్టిఫికెట్ లభించింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ సూపర్ నేచురల్ థ్రిల్లర్ కథాంశమిది. 1500 నుంచి 2000 సంవత్సరం మధ్యకాలంలో మూడు కాలాల వ్యవధుల్లో ఈ కథ సాగుతుంది అని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ తెలుగు, కన్నడ భాషల్లో ఈ సినిమాను విడుదల చేస్తున్నాం. ఇటీవల విడుదలైన ట్రైలర్, పాటలకు మంచి స్పందన లభిస్తున్నది. గ్రాఫిక్స్ అలరిస్తాయి. సెన్సార్ సభ్యులు మంచి సినిమా చేశామని ప్రశంసించడం ఆనందంగా ఉంది. ప్రారంభం నుంచి ముగింపు వరకు ప్రతి క్షణం ఉత్కంఠను పంచుతుంది అని పేర్కొన్నారు.

## అఖిల్ కొత్త చిత్రం మొదలైంది!



అఖిల్ అక్కినేని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం శుక్రవారం హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకుడు. ఒంగోలు గిత్త తరువాత బొమ్మరిల్లు భాస్కర్ తెలుగులో మరో సినిమా చేయలేదు. కొంత విరామం తర్వాత ఆయన తెరకెక్కిస్తున్న చిత్రమిది. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ పతాకంపై బన్నీవాసు, వాసువర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి అల్లు అర్జున్ తనయుడు అయాన్ కెమెరా స్విచ్ఛాన్ చేయగా, బేబీ అన్విత క్లాప్‌నిచ్చారు. హీరో నాగార్జున గౌరవ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి కెమెరా: వి. మణికందన్, సంగీతం: గోపీసుందర్, ఎడిటింగ్: మార్తాండ్ కె. వెంకటేష్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: బొమ్మరిల్లు భాస్కర్.

## స్వేచ్ఛ కోసం సమరం



గాయని మంగ్లీని నటిగా పరిచయం చేస్తూ చెర్రీస్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై సతీష్ నాయుడు నిర్మిస్తున్న చిత్రం స్వేచ్ఛ. కె.పి.ఎన్.చౌహాన్ దర్శకుడు. చిత్రీకరణ పూర్తయింది.

దర్శకుడు మాట్లాడుతూ పర్యావరణానికి చెట్లు ఎంత ముఖ్యమో ఈ స స్రృష్టికి ఆడపిల్ల అంతే ముఖ్యమనే చక్కని సందేశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. స్వేచ్ఛ కోసం ఓ యువతి చేసిన సమరం నేపథ్యంలో సినిమా సాగుతుంది అన్నారు. పాపికొండలు, నర్సాపూర్, అశ్వారావుపేట, పాల్వంచ తదితర ప్రాంతాల్లో చిత్రీకరించాం. త్వరలో సెన్సార్ పూర్తి చేసి జూన్ రెండవ వారంలో విడుదల చేయనున్నాం అని నిర్మాత తెలిపారు.

# కాబోయే సీఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీఎం కేసీఆర్

## ఇరుగు పొరుగు రాష్ట్రాలతో స్నేహదోరణి కలిగియుండాలి



**జగన్‌కు ఘన స్వాగతం:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన వైఎస్ జగన్ ప్రగతి భవన్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఘన స్వాగతం పలికారు. జగన్ ను ఆలింగనం చేసుకున్నారు. పోచంపల్లి ఇక్కత్ శాలువాకప్పి సన్మానించారు. కరీంనగర్ పిలిగ్రీ జ్ఞాపిక బహుకరించారు. సిఎం బాధ్యతల్లో విజయవంతం కావాలని జగన్ ను దీవించారు. స్వీటు తినిపించి సంతోషం పంచుకున్నారు. రాష్ట్ర మంత్రులను, ఇతర ప్రముఖులను జగన్ కు పరిచయం చేశారు. జగన్ భార్యకు కేసీఆర్ సతీమణి శోభారాణి, కేటీఆర్ సతీమణి శైలిమ స్వాగతం పలికారు. జగన్ వెంట ఆంధ్రప్రదేశ్ ఎంపిలు విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డి ఉన్నారు. కేసీఆర్ తో పాటు జగన్ కు స్వాగతం తెలిపిన వారిలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మంత్రులు మహమూద్ అలీ, ఈటెల రాజెందర్, ఇంద్రకరణ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వి.శ్రీనివాస గౌడ్, మల్లారెడ్డి, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు, ఎంపి జె. సంతోష్ కుమార్, మాజీ ఎంపిలు బి.వినోద్ కుమార్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రావణ్ రెడ్డి తదితరులున్నారు.



హైదరాబాద్: ఇరుగు పొరుగు రాష్ట్రాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరించడమే తమ విధానమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో కూడా అదే విధానం అవలంభిస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. గోదావరి, కృష్ణా నదీ జలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటే రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయని సిఎం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి, వైఎస్ఆర్సిపి ఎల్.పి. నేతగా ఎన్నికైన వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీ సమేతంగా శనివారం సాయంత్రం ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకుల మధ్య కొద్ది సేపు చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో మంచి సంబంధాలు నెలకొల్పుతామని సిఎం కేసీఆర్ స్నేహహస్తం అందించారు.

ఇరుగు పొరుగు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరించడం మంచిదని మేము మొదటి నుంచి భావిస్తున్నాము. నేను స్వయంగా మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ను కలిశాను. దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర మధ్య ఉన్న జల వివాదాల కారణంగా ప్రాజెక్టుల నిర్మాణం ఆగిపోవడంపై నేనే చొరవ తీసుకుని మాట్లాడాను. లివ్ అండ్ లెట్ లివ్ తమ విధానమని చెప్పాను. వివాదాలు పరిష్కరించుకోవడం వల్ల రెండు రాష్ట్రాలకు మేలని చెప్పాను. దీంతో సహకరించడానికి మహారాష్ట్ర ముందుకొచ్చింది. ఫలితంగా కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులు నిర్మించుకోగలుగుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో కూడా ఇలాంటి సంబంధాలనే కొనసాగించాలన్నది మా విధానం. రెండు రాష్ట్రాలకు మేలు కలిగేలా వ్యవహరిద్దాం అని జగన్ తో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గోదావరి నది నుంచి ప్రతీ ఏటా 3,500 టిఎంసిలు సముద్రంలో కలుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం గరిష్టంగా 700-800 టిఎంసిలు మాత్రమే వాడుకోగలదు. మిగతా నీరంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాడుకునే వీలుంది. ప్రకాశం బ్యారేజి ద్వారా సోమశిల వరకు గ్రావిటీ ద్వారానే గోదావరి నీటిని పంపించవచ్చు. దీంతో యావత్ రాయలసీమను సస్యశ్యామలం చేయవచ్చు. కేవలం రెండు లిఫ్టులతో గోదావరి నీళ్లను రాయలసీమకు పంపించవచ్చు. గోదావరి నీళ్లను వాడుకుని ఆంధ్రప్రదేశ్ రైతులకు సాగునీరు ఇవ్వవచ్చు అని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. త్వరలోనే రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులతో సహా సమావేశమై అన్ని అంశాలపై చర్చించుకోవాలని ఇద్దరు నాయకులు నిర్ణయించారు.



# యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

## డ్రగ్స్ సరఫరాపై సమాచారమందజేయాలి

## ప్రొహిబిషన్ & ఎక్సైజ్ డీసీ శ్రీనివాసరావు

విశాఖ క్రైం: యువత పెడదారిన పట్టకుండా.. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని విశాఖప్రొహిబిషన్ & ఎక్సైజ్ డీసీ శ్రీనివాసరావు విద్యార్థులకు పిలుపునచ్చారు. శనివారం విశాఖ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ 4వ పట్టణ జోన్ పరిధిలో ఓల్డ్ ఐటిఐలో మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ మత్తుకు బానిసలవ్వొద్దు.. ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు.. మాదక ద్రవ్యాలు సేవిస్తే అధోగతి.. మానితే పురోగతి.. అనే నినాదంతో యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశ నిర్దేశకులని అటువంటి విద్యార్థి దశలో ఉన్న యువతకు కొన్ని అశాంఘిక శక్తులు క్షణిక సుఖాలను ఎరగా చూపిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆయన అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగదారులే కాకుండా సరఫరా చేసిన వారిపై పూర్తి సమాచారాన్ని అందించాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఏసీ భాస్కరరావు, సర్కిల్-4 సీఐ డి. రామమోహన్ రెడ్డి మరియు విద్యార్థినీ విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి ఆశీస్సులు అందుకున్న ప్రముఖ వ్యాపార వేత్త నవయుగా విశ్వేశ్వర రావు

# వెలగపూడి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి

## నగర వైకాపా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ డిమాండ్



విశాఖపట్నం: రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా ఎన్నికల్లో ప్రభంజనాన్ని సృష్టించిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని ఓర్వలేని కొంతమంది టీడీపీ నాయకులు నోటికొచ్చినట్టు మాట్లాడడాన్ని తాము ఖండిస్తున్నామని నగర వైసీపీ అధ్యక్ష్యులు వంశీకృష్ణ శ్రీనివాసరావు మండిపడ్డారు.

నేడు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం లో మరోసారి గెలిచిన వెలగపూడి తమ నాయకుడైన జగన్మోహన్ రెడ్డిపై అవమానకర వాక్యలు చెయ్యడం ఖండిస్తున్నామని అన్నారు.ఇష్టాసారంగా మాట్లాడుతూ అహంకార ధోరణిలో అనరాని మాటలు అనడం అసంస్కారం అని నిప్పులు చెరిగారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ లిక్కర్ మాఫియాకు డాన్ అన్న పేరును సార్ధకం చేసుకుంటున్న వ్యక్తి ప్రజా సంక్షేమమే ద్యేయంగా ముందుకు సాగుతున్న తమ అధినేత జగన్మోహన్ రెడ్డి పై దుర్భాషలాడడం మంచిది కాదని హెచ్చరించారు.నైతికవిలువలు లేని వెలగపూడి మరోసారి నోరుజారితే చెప్పుదెబ్బలు తింటారని హెచ్చరించారు.వెంటనే కాబోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వేలగపూడి భహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.త్వరలో వెలగపూడి అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేయనున్నామని ముందస్తు హెచ్చరిక చేశారు.

ఈ సమావేశంలో అదనపు కార్యదర్శులు రవిరెడ్డి, మొల్లి అప్పారావులు సీనియర్ నాయకులు పేర్ల విజయ చందర్ బోని శివరామకృష్ణ ,కెఆర్ పాత్రుడు,రాజబాబు , చొక్కర శేఖర్ పీతల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ అభ్యర్థి అక్కరమానివిజయనిర్మాల గారి ఆధ్వర్యంలో ఫలితాలు విడుదల అయ్యే రోజు విశాఖ తూర్పు టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పై అనుచిత వ్యాఖ్యలపై మరియు ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై రిటర్నింగ్ అధికారి జీజ2 వెంకటేశ్వర రావు గారికి మరియు ద్వారకా డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వారికి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com